



# విజయభాను

44th వార్షికోత్సవం విజయభాను

విశాఖపట్నం, శనివారం 14-08-2021 | VIJAYABHANU DAILY ★ VISAKHAPATNAM | సంపుటి : 44 సంచిక : 287 పేజీలు : 8 వెల : 1 రూపాయి


## నాణ్యత విషయంలో ఎటువంటి లోటుపాట్లు రాకుండా చూడాలి

### రాష్ట్ర పర్యాటకల శాఖా మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు



విశాఖపట్నం : మనబడి, నాడు- నేడు పనులకు సంబంధించి నాణ్యత విషయంలో ఎటువంటి లోటుపాట్లు రాకుండా చూడాలని రాష్ట్ర పర్యాటకల శాఖా మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం స్థానిక కలక్టరేటులో మనబడి, నాడు-నేడు కార్యక్రమాలపై సమీక్షించారు. మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి దేశంలో ఎక్కడా లేని విధంగా విద్యా, వైద్య రంగాలకు అధిక ప్రాధాన్యత కల్పిస్తూ ప్రభుత్వ పాఠశాలలు, ఆసుపత్రుల అభివృద్ధికి పాటు పడుతున్నారన్నారు. కార్పొరేట్ పాఠశాలల దీటుగా మౌళిక వసతులతో రూపు దిద్దడం జరుగుతుందన్నారు. ఈ నెల 16న జగనన్న విద్యా దీవెన రెండవ విడత కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి తూర్పు గోదావరి జిల్లాలో ప్రారంభించనున్నారని ఆ రోజున అన్ని నియోజకవర్గ ప్రభుత్వ పాఠశాలల్లో శాసనసభ్యులు ప్రారంభిస్తున్నారన్నారు. నాడు-నేడు పథకం క్రింద తొమ్మిది రకాల సదుపాయాలు మరుగుదొడ్లు, నిరంతర నీటి సరఫరా, ఫ్యాన్లు, లైట్లు, రక్షిత త్రాగునీరు, ఫర్నిచర్, పాఠశాలలకు రంగులు, పాత భవనాల మరమ్మత్తులు, గ్రీన్ చాక్ బోర్డులు, ఇంగ్లీషు ల్యాబ్, ప్రహరీ గోడలు తదితర మౌళిక వసతులకు సంబంధించి ఎప్పటికప్పుడు తనిఖీలు చేయాలన్నారు. ఆసుపత్రులకు సంబంధించి నిర్మాణాలు, మరమ్మత్తులను వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. జిల్లా కలెక్టరు డా.ఎ.మల్లిఖార్జున మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో జరుగుతున్న పనులను సంబంధిత అధికారులు నిరంతర పర్యవేక్షణ చేస్తున్నారన్నారు. ఆసుపత్రుల అభివృద్ధికి సంబంధించి రూ.14.64 కోట్లతో తొమ్మది పి.హెచ్.సి.లు నిర్మాణాలు జరుగుతున్నాయని ఈ సంవత్సరం డిసెంబరు నాటికి పూర్తి అవుతాయన్నారు. రూ. 38.63 కోట్లతో 77

తరువాయి 2లో..

## అగ్రికల్చర్ విద్యార్థులు ఆర్బీకేల్లో నెల రోజులు పనిచేయాలి

### వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి



అమరావతి: హార్టికల్చర్,సెరికల్చర్,వ్యవసాయ అనుబంధశాఖలపై వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి శుక్రవారం తాడేపల్లిలోని క్యాంప్ కార్యాలయంలో సమీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా సీఎం జగన్ మాట్లాడుతూ.. "ఉద్యాన రంగంలో రైతులు ఆదాయాన్ని పెంచే వ్యూహాలను అమలు చేయాలి. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని, విజ్ఞానాన్ని రైతులకు అందించడం కోసం జాతీయంగా, అంతర్జాతీయంగా నైపుణ్య సంస్థలు, యూనివర్సిటీల సహకారం తీసుకోవాలి. నిరంతర పరిశోధనలు, పరస్పర సమాచార మార్పిడి ద్వారా అధ్యయనం, ప్రయోగాలు కొనసాగాలి. ఎప్పటికప్పుడు వస్తున్న కొత్త వంగడాలు, సాగులో సమస్యల పరిష్కారం, ఫుడ్‌ప్రాసెసింగ్ రంగంలో కొత్త టెక్నాలజీ, ప్రాసెసింగ్‌కు అనుకూలమైన రకాల సాగే లక్ష్యంగా ఈ పరిశోధనలు ఉండాలని" అధికారులకు దిశానిర్దేశం చేశారు.

**కర్నూలులో ఉల్లి సాగుపై ఫోకస్ పెట్టండి**

"కర్నూలు జిల్లాలో మంచి మార్కెట్ అవకాశాలున్న ఉల్లి సాగుపై ఫోకస్ పెట్టండి. నాణ్యమైన మంచి రకం ఉల్లి సాగయ్యేలా చూడండి. ఫుడ్ ప్రాసెసింగ్‌కు అనుకూలంగా ఉన్న వెరైటీలు సాగయ్యేలా చూడాలి. టమోటను రోడ్డుమీద వేయడం, ధరలేక పొలంలోనే రైతులు ఉల్లిపంటను వదిలేసే పరిస్థితి కనిపించకూడదు. దీనికోసం సరైన పరిష్కారాలను చూపాలి" అని సీఎం జగన్ అధికారులను ఆదేశించారు.

**ఫ్రూట్ బౌల్ ఆఫ్ ఇండియాగా ఏపీ**

ఉద్యానపంటల్లో గరిష్ట సాగుతో ఏపీ ఫ్రూట్ బౌల్ ఆఫ్ ఇండియాగా పేరు పొందిందని అధికారులు సీఎం జగన్‌కు తెలిపారు. కొబ్బరి, అరటి, బొప్పాయి, మిరప, టమోట, ఉల్లి, బత్తాయి పంటల సాగుపై సీఎంకు వివరాలందించారు. వీటి సాగుపై ప్రత్యేక దృష్టి సారించాలని సీఎం జగన్ సూచించారు. కొబ్బరి, బొప్పాయి, టమోట సాగులోనూ, ఉత్పాదకతలోనూ దేశంలోనే ఏపీ ప్రథమ స్థానంలో నిల్చిందని అధికారులు తెలిపారు. టిష్యూ కల్చర్ విధానంలో అరటిసాగు చేపడుతున్నామన్నారు. ఫుడ్ ప్రాసెసింగ్‌లో భాగంగా 25 పార్లమెంటు నియోజకవర్గాల్లో వివిధ వ్యవసాయ ఉత్పత్తుల ప్రాసెసింగ్ యూనిట్ల నిర్మాణ పనులు మొదలు కావాలని సీఎం జగన్ అదేశించారు. అక్టోబరు నుంచి దశలవారీగా నిర్మాణ పనులు ప్రారంభమవుతాయని అధికారులు తెలిపారు.

**కొబ్బరికి మంచి ధర వచ్చేలా చూడాలి**

కొబ్బరికి కూడా మంచి ధర వచ్చేలా చూడాలని.. కొబ్బరిమీద నిరంతరం పరిశోధనలు చేయాలని హార్టికల్చర్ విశ్వవిద్యాలయం

తరువాయి 2లో..



# సింహగిరి కి 'ప్రసాద్' పథకం

- 70 కోట్లు తో ప్రతిపాదనలు - 55 కోట్లు మంజూరు - భక్తుల మౌలిక సదుపాయాలకే ప్రత్యేక ప్రాధాన్యత
- గిరి ప్రదక్షిణ కోసం ప్రత్యేక ట్రాక్ - 2000 మంది భక్తులకు వెయిటింగ్ రూమ్...
- మాధవధార మెట్ల మార్గం, వరాహ పుష్కరణీ అభివృద్ధి
- టెంపుల్ టూరిజం అధికారులతో మంత్రి అవంతి సమీక్ష సమావేశం



విశాఖపట్నం : కేంద్ర ప్రభుత్వము అమలు చేస్తున్న 'ప్రసాద్' పథకంలో భాగంగా సింహాచలం దేవస్థానం అభివృద్ధికి నిధులు మంజూరు చేయడం సంతోషంగా ఉందని రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు అన్నారు.రాష్ట్రంలో టెంపుల్ టూరిజం అభివృద్ధిలో భాగంగా రూపొందించిన ప్రణాళికలను కేంద్ర టూరిజం శాఖ మంత్రి కిషన్ రెడ్డికి తాను రాసిన లేఖకు స్పందించి కేంద్రం నుంచి టూరిజం అండర్ సెక్రటరీ ఎస్. ఎస్. వర్మను ప్రాజెక్టు పరిశీలనకై పంపించినందుకు కేంద్ర మంత్రికి ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సంధర్భంగా శుక్రవారం మంత్రి క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలోపలు అభివృద్ధి పనుల వివరాలను వెల్లడించారు. సింహాచలం దేవస్థానం అభివృద్ధికి గతంలోనే ప్రతిపాదనలు పంపించినా కరోనా పరిస్థితుల వల్ల ఆలస్యమైందని మంత్రి అన్నారు. దేవస్థానం అభివృద్ధి పనుల నిమిత్తం 70 కోట్లతో ప్రతిపాదనలు పంపించగా 55 కోట్లు మంజూరయ్యాయని మంత్రి అన్నారు. మాధవధార నుంచి ఉన్న సింహాచలం మెట్ల మార్గాన్ని పునరుద్ధరించి భక్తులకు వినియోగంలోకి తెస్తామన్నారు. గతములో ఆగమశాస్త్ర నిబంధనల ప్రకారం అండర్ పాస్ నిర్మాణం చేపట్టదలచినా చినజీయర్ స్వామి సలహా మేరకు విరమించుకున్నామని.. అందుకే మెట్ల మార్గాన్ని అభివృద్ధి చేయాలని నిర్ణయించామని అన్నారు. లిపుష్కరిణి అభివృద్ధిలో భాగంగా భక్తుల సౌకర్యార్థం స్నాన ఘాట్ల నిర్మాణం, డ్రెస్ చేంజింగ్ రూమ్స్, లైటింగ్, ల్యాండ్ స్కేప్ అభివృద్ధి చేస్తామన్నారు. ఆలయంలో యజ్ఞశాల నిర్మించి యాగాలు జరిగేలా చూస్తామన్నారు. శనివారం, ఏకాదశి, చందనోత్సవం వంటి పుణ్య తిథుల్లో ఆలయానికి భక్తుల రాక ఎక్కువగా ఉంటుంది కాబట్టి.. తిరుమల తరహాలో క్యూ కాంప్లెక్స్ ను విస్తరిస్తామని అన్నారు. భక్తుల సౌకర్యం కోసం తిరుమల తరహాలో 2వేల మందికి సరిపడా వెయిటింగ్ హల్ నిర్మాణం చేపడతామన్నారు. ఆలయం దిగువన కూడా ఈతరహా వెయిటింగ్ హల్ నిర్మిస్తామన్నారు. గురుపూర్ణిమ రోజున

తరువాయి 2లో..

## పంద్రాగస్టు వేడుకల ఏర్పాట్లను పరిశీలించిన డీజీపీ గౌతమ్ సవాంగ్



విజయవాడ: రాష్ట్ర ప్రభుత్వం మున్సిపల్ స్టేడియంలో పంద్రాగస్టు వేడుకలకు ఏర్పాట్లు చేస్తోంది. ఈ నేపథ్యంలో పోలీస్ పరేడ్, సీఎం ప్రసంగం మాక్‌డ్రిల్‌ను పోలీసులు నిర్వహించారు. ఈ వేడుకల ఏర్పాట్లను డీజీపీ గౌతమ్ సవాంగ్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. వేడుకలకు వీవీఐపీ, వీఐపీలతో పాటు కొందరికే

తరువాయి 2లో..

## స్థాయి సంఘ సమావేశం నిర్వహించిన నగర మేయర్





విశాఖపట్నం : మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ యొక్క స్థాయి సంఘ సమావేశం శుక్రవారం జివిఎంసి ప్రధాన కార్యాలయంలో స్థాయి సంఘ సమావేశ మందిరం నందు నగర మేయర్ మరియు స్థాయి సంఘం చైర్మెన్ గొలగాని హరి వెంకట కుమారి ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించడమైనది. ఈ స్థాయి సంఘ సమావేశ అజెండాలో పొందుపరిచిన 13 అంశాలులో 1 నుండి 8 మరియు 12, 13 అంశాలు ఆమోదం పొందగా, 09, 10, 11 అంశములు అజెండా నుండి తొలగించడమైనది. ఈ సమావేశంలో జివిఎంసి అదనపు కమిషనరు డా. వి. సన్యాసి రావు, డి.సి.ఆర్. పి. నల్లనయ్య, పర్యవేక్షక ఇంజనీర్లు శ్యాంసన్ రాజు, గణేష్ బాబు, కార్యదర్శి లావణ్య, కార్యనిర్వాహక ఇంజనీర్లు చిరంజీవి, రాయల్ బాబు, డి.ఇ.ఒ. శ్రీనివాస్ తదితర అధికారులు పాల్గొన్నారు.



# సినీ కళాకారులను ఆదుకోవాలి

**- కోవిడ్ కారణంగా అతలాకుతలమౌతున్న కళాకారుల బతుకులు**

**- ఏపీ మూవీ ఆర్టిస్ట్స్ లోగోను ఆవిష్కరించిన ఎంపీ ఎంవివి సత్యనారాయణ**



మద్దిలపాలెం : ఆంధ్రప్రదేశ్ మూవీ ఆర్టిస్ట్స్ అసోసియేషన్(ఏపీ మా) నూతన లోగోను, ఆర్టిస్టుల గుర్తింపు కార్డులను విశాఖ పార్లమెంట్ సభ్యుడు ఎంవీవీ సత్యనారాయణ శుక్రవారం ఉదయం లాసన్స్ బే కాలనీ తన కార్యాలయంలో ఆవిష్కరించారు.ఈ సందర్భం గా అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు ఏ.ఎం ప్రసాద్,అధ్యక్షుడు ఎం.కృష్ణకిషోర్ లు అసోసియేషన్ కార్యకలాపాలను ఎంపీ కు వివరించారు.

కరోనా వలన కళాకారులకు సినిమాలు, కళ ప్రదర్శనలు లేక అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని,తక్షణమే కళాకారుల ఆదుకోవాలని ఎంపీ ని కోరారు.దీనిపై ఎంపీ సానుకూలంగా స్పందించి కళాకారుల సమస్యలను సీఎం జగన్మోహన్ రెడ్డి దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు.విశాఖ రాజధాని కాబోతున్న నేపథ్యంలో కళాకారులకు మంచి ప్రాముఖ్యత ఉంటుందన్నారు.క ళాకారుల సంక్షేమం కోసం తన వంతు కృషి చేస్తానని ఆయన స్పష్టం చేశారు.మాజీ డిప్యూటీ మేయర్ దాడి సత్యనారాయణ మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కళాకారులకు అండగా నిలుస్తున్నారని తెలిపారు.కళాకారులు అంటే తనకు ఎంతో అభిమానమని, వారికి అన్ని విధాల ప్రభుత్వం సాహాయ పడేలా కృషి చేస్తానన్నారు.ఏపీ మూవీ ఆర్టిస్ట్స్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు ఏఎం ప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్రంలో అసోసియేషన్ అభివృద్ధికి కృషి చేస్తామని,ఇందులో భాగంగా 13 జిల్లాలకు చెందిన కళాకారులకు గుర్తింపు కార్డులను త్వరలోనే అందజేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో అసోసియేషన్ కార్య నిర్వాహక కార్యదర్శులు సి.హెచ్.రమేష్ యాదవ్, పి.వెంకటరెడ్డి, ఉపాధ్యక్షులు రవితేజ, పి.వి.రమణ,ఎస్.ఎఫ్.ఎక్స్ ఫిల్మ్ స్టూడియో అధినేత పి.శ్యాం కుమార్.ఎం.సాయి సంతోష్ పట్నాయక్ పాల్గొన్నారు.

# అష్టలక్ష్మి ఆలయంలో 'గరుడాళ్వార్'



మధురవాడ : శ్రావణ మాసం సందర్భంగా మహా విశాఖ 6 వ వార్డ్ పరిధి కొమ్మాది అష్టలక్ష్మి ఆలయంలో ఘనంగా విశేష పూజలు నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు చామర్తి శ్రీధర్ స్వామి ఆధ్వర్యంలో ముందుగా శ్రీ మహా విష్ణు వాహనం "గరుడాళ్వార్" కి పంచామృత అభిషేకాలు అలాగే అంగరంగ వైభోగంగా అష్టలక్ష్మి హెూమం నిర్వహించారు, అనంతరం ప్రత్యేక అలకంరంతో భక్తులకు శ్రీ లక్ష్మి నారాయణస్వామి దర్శన భాగ్యం కల్పించారు.

ఈ కార్యక్రమంలో అన్నంరాజు సత్యనారాయణ మూర్తి, రామ దేవి దంపతులు తదితరులు పాల్గున్నారు.

# శిక్షణ కాదు... ఉపాధి కల్పన కావాలి ...

శ్రీకాకుళం : యువతకు అందిస్తున్న వివిధ శిక్షణా కార్యక్రమాలు ఉపాధి కల్పన ధ్యేయంగా సాగాలని జిల్లా కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్ అన్నారు. జిల్లాలో ఉపాధి శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్న సంస్థలతో కలెక్టర్ కార్యాలయంలో శుక్రవారం జిల్లా కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ యువతకు శిక్షణ మాత్రమే కాదని, ఉపాధి కల్పనే ధ్యేయంగా పని చేయాలని స్పష్టం చేశారు. జిల్లాలో నైపుణ్య అభివృద్ధి కార్యక్రమాల్లో శిక్షణ పొందుతున్న అభ్యర్థుల వివరాలు అందుబాటులో ఉండాలని కలెక్టర్ చెప్పారు. అభ్యర్థులు ఏ కోర్సుల్లో చేరుతున్నారు, ఏ సంస్థలో ఉపాధి పొందుతున్నారు తదితర అంశాల వివరాలు ఉండాలని ఆయన అన్నారు. ఉపాధి లభించినప్పటికీ ఆ సంస్థలో ఎంత కాలం పని చేస్తున్నారు లేదా ఇతర సంస్థలకు మారితే అందుకు స్పష్టమైన వివరాలు ఉండాలని ఆయన పేర్కొన్నారు. అభ్యర్థుల శిక్షణ ఉపాధి అవకాశాలు తదితర అంశాలపై పూర్తి సమాచారం ఉండాల్సిందేనని కలెక్టర్ స్పష్టం చేశారు ఇందుకు ఒక ప్రత్యేక యాప్ రూపొందించాలని, ఆ యాప్ ద్వారా యువత ఉపాధి అవకాశాలు పొందుటకు అవకాశం కల్పించాలని సూచించారు. బ్యాంకుల ఆధ్వర్యంలో పనిచేస్తున్న గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ కేంద్రాల్లో శిక్షణ పొందిన అభ్యర్థులకు శత శాతం రుణాలు కల్పించి స్వయం ఉపాధికి బాటలు వేయాలని జిల్లా కలెక్టర్ అన్నారు. నాణ్యమైన శిక్షణ కల్పించడం వల్ల ఇది సాధ్యం అవుతుందని ఆయన పేర్కొన్నారు. శిక్షణ పొందడం ఒక ఎత్తు అయితే అనంతర పరిణామాలు మరో ఎత్తని వాటిపై స్పష్టమైన ప్రణాళికలు ఉండాలని పేర్కొన్నారు. చేనేత కారులకు రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ చేపడుతున్న ఇ కామర్స్ మరియు డిజిటల్ మార్కెటింగ్ లో శిక్షణ కల్పించాలని సూచించారు.

రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ జిల్లా మేనేజర్ డా.గోవింద రావు మాట్లాడుతూ జిల్లాలో అకడమిక్, నాన్ అకడమిక్ కేటగిరీలుగా నైపుణ్య శిక్షణ కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని వివరించారు. అకడమిక్ శిక్షణా కార్యక్రమాలను విద్యాసంస్థలలో చదివే విద్యార్థులకు అందిస్తున్నామని, నాన్ అకడమిక్ రంగంలో నిరుద్యోగ యువతకు వివిధ కార్యక్రమాల కింద శిక్షణ అందిస్తున్నామని చెప్పారు. శిక్షణలో పాల్గొన్న యువతకు ల్యాప్టాప్, టాబ్ తదితర మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామని తెలిపారు. 2021 - 22 సంవత్సరంలో కోవిడ్ నేపథ్యంలో 1551 మంది శిక్షణలో చేరగా 336 మంది ఉపాధి పొందారని తెలిపారు. జిల్లాలో ఉపాధి నైపుణ్య శిక్షణ కేంద్రం నరసన్నపేట మండలంలో మంజూరైందని అందుకు అవసరమైన భూమిని కేటాయించాలని కోరారు. నైపుణ్య శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్న ఇతర సంస్థల ప్రతినిధులు తమ వివరాలను తెలియజేశారు.

ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఆర్. శ్రీరాములు నాయుడు, జిల్లా ఉపాధి కల్పనాధికారి జి. శ్రీనివాసరావు, సెట్ శ్రీ ముఖ్య కార్య నిర్వహణాధికారి కె.సూర్య ప్రభాకర రావు, క్రీడల చీఫ్ కోచ్ బి. శ్రీనివాస కుమార్, డిఆర్డిఏ పిడి బి.శాంతి శ్రీ, ఏపీఈడబ్ల్యుఐడిసి ఇఇ కె.భాస్కర రావు, నాక్ సహాయ సంచాలకులు చిట్టిబాబు, నెహ్రూ యువ కేంద్ర ఏవో డి.శ్రీనివాస్, ఇతర సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.



*నగరి ఎమ్మెల్యే ఆర్.కె.రోజా సెల్వమణి దంపతులు నగరి దేశమ్మ దేవాలయములో శ్రావణ శుక్రవారం పర్వదినాన్ని పురస్కరించుకుని పాలాభిషేకం నిర్వహించారు. శ్రీ దేశమ్మ ఆలయంలో ప్రతి యేడాది ఆడి మహోత్సవంలో భాగంగా సంప్రదాయబద్ధంగా జరిగే పాలాభిషేకం కార్యక్రమంలో పాల్గొన్నారు.*

# శైలజానాథ్ కు స్వాగతం పలికిన కాంగ్రెస్ నాయకులు



విశాఖపట్నం : ఇటీవల ఢిల్లీ పర్యటన ముగించుకుని విశాఖ వచ్చిన పిసిసి అధ్యక్షుడు శైలజానాథ్ కు కాంగ్రెస్ నాయకులు స్వాగతం పలికారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తో సమావేశం అయ్యి రాష్ట్ర రాజకీయాలు, భవిష్యత్తు కార్యాచరణ పై చర్చించి నట్లు శైలజానాథ్ తెలిపారు.శైలజానాథ్ ను కలిసిన వారిలో విశాఖ నగరాల సంక్షేమ సంఘం సిటీ అధ్యక్షులు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, దక్షిణ నియోజకవర్గం బోరాడ వెంకటరమణ, ఎపిసిసి ప్రధాన కార్యదర్శులు జివి.నారాయణరావు, జమ్మ ఆదినారాయణ, కాంగ్రెస్ నాయకులు, విశాఖ ఉక్కు పరిరక్షణ కమిటీ కన్వీనర్ గంప గోవిందు, కోవిడ్ కమిటీ కన్వీనర్ గుత్తుల శ్రీనివాసరావు, పరదేశి,దేవా తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు .

# శరవేగంగా 7వ వార్డులో అభివృద్ధి పనులు



మధురవాడ : మహా విశాఖ 7 వ వార్డులో అభివృద్ధి పనులు స్పీడ్ అందుకున్నాయి, స్థానిక ఎన్నికలు ముందు వైసీపీ 7 వ వార్డ్ అధ్యక్షుడు పోతిన శ్రీనివాసరావు ఇచ్చిన హామీ పనులు ఇప్పుడు శరవేగంగా జారుతున్నాయి. సుమారు 24 లక్షల రూపాయలతో కళానగర్, పోర్ట్ కాలోలలో జరుగుతున్నా డ్రైనేజీ పనులు శుక్రవారం స్థానిక వైసీపీ నాయకులు పర్యవేక్షించారు. ఈ సందర్భంగా స్థానికులు మంత్రి ముత్తం శెట్టి శ్రీనివాసరావుకు వార్డ్ అధ్యక్షులు పోతిన శ్రీనివాసరావుకు ప్రేత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# యోగాలో రామారావుకు గీతం పిహెచ్డి

సాగర్నగర్ : గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం గీతం స్కూల్ ఆఫ్ గాంధీయన్ స్టడీస్ నుంచి ఉప్పాడ రామారావు "యోగా థెరిపీ ఇండివిడ్యువల్ ఇంటిగ్రేషన్ అనే అంశంపై జరిపిన పరిశోధనకు గాను గీతం పి.హెచ్.డి అవార్డును ప్రకటించింది. ఈ పరిశోధనను డాక్టర్ ఎన్.ఝాన్సీరాణి పర్యవేక్షణలో జరిపినట్లు డాక్టర్ రామారావు తెలిపారు. ఈ పరిశోధన ద్వారా పతంజలి, అష్టాంగ యోగ ప్రక్రియలైన యమ,నియమ, ఆసన, ప్రాణయామ, ప్రత్యహర, ధారణ, ధ్యాన మరియు సమాధిలలో -ఆసన, ప్రాణయామ, ధ్యాన ప్రక్రియల ద్వారా యోగా చికిత్సను చేయడమెకాకుండా ఈ ప్రక్రియలతో పాటుగా, అలోపతి, ఆయుర్వేద సిద్ధ, నేచురోపతి, ఫిజియోథెరపి మరియు కైరోప్రాక్టిక్ ప్రక్రియలను యోగ చికిత్సను అనుసంధానం చేయవచ్చునని తన పరిశోధనల ద్వారా గుర్తించినట్లు డాక్టర్ రామారావు తెలిపారు.

మొదటి పేజీ తరువాయి

# అగ్రికల్చర్ విద్యార్థులు ఆర్బీకేల్లో నెల రోజులు పని చేయాలి

వీసీని సీఎం జగన్ ఆదేశించారు. కొబ్బరిసాగులో ఎదురవుతున్న సమస్యల మీద నిరంతరం పరిశోధనలు కొనసాగాలని.. అవసరమైతే అత్యుత్తమ సంస్థల సహకారం కూడా తీసుకోవాలని సీఎం ఆదేశించారు. జాతీయ, అంతర్జాతీయ విశ్వవిద్యాలయాలతో సహకారం, సమాచార మార్పిడి నిరంతరం కొనసాగాలని తెలిపారు. దీనివల్ల మంచి వంగడాలను పెట్టడంతోపాటు సాగులో వస్తున్న సమస్యలకు మంచి పరిష్కారాలు లభిస్తాయన్నారు. వీటితోపాటు ప్రాసెసింగ్ రంగంలో వస్తున్న సాంకేతిక పరిజ్ఞానంపైనా ఎప్పటికప్పుడు అధ్యయనాలు జరగాలన్న సీఎం.. వీటికి అనుగుణంగా సాగులో మార్పులు, అనుకూలమైన వంగడాలను సాగుచేసేలా తగిన చర్యలు తీసుకునే అవకాశం లభిస్తుందని తెలిపారు.

'రైతుభరోసా కేంద్రాలకు వచ్చినప్పుడు రైతులు వ్యక్తం చేస్తున్న సందేహాలను నివృత్తి చేసేలా వ్యవస్థ ఉండాలి. ఆర్బీకేల్లో ఉండే అగ్రికల్చర్ అసిస్టెంట్లు ఆ సందేహాలను తీర్చేలా ఉండాలి. దీనివల్ల రైతులకు, అగ్రికల్చర్ అసిస్టెంట్లకు మధ్య మంచి వాతావరణం ఉంటుంది.. అనుకున్న ఫలితాలను సాధించగలుగుతాము. ఈ విషయంలో జవాబుదారీతనం ఉండాలి. అగ్రికల్చర్ విద్యార్థులు తప్పనిసరిగా ఆర్బీకేల్లో కనీసం నెలరోజులపాటు పనిచేసేలా నిబంధన పెట్టాలి. దీనివల్ల వాటి పనితీరు, కార్యక్రమాలపై వారికి అవగాహన, పరిజ్ఞానం వస్తాయని" సీఎం జగన్ తెలిపారు. అధిక ఆదాయాన్నిచ్చే పంటల సాగువైపు రైతులను ప్రోత్సహించాలని అధికారులకు సీఎం జగన్ నిర్దేశించారు. బోర్ల కింద వరిసాగు, సుబాబుల్, పొగాకు, చెరకు, మొక్కజొన్న వంటి పంటల సాగుని క్రమంగా తగ్గించి, ఉద్యానపంటలసాగు వైపు మొగ్గుచూపేలా రైతులను మోటివేట్ చేస్తున్నామని అధికారులు తెలిపారు. 2020%--%21లో ఈ విధంగా 1 లక్షా 42వేల 565 ఎకరాల్లో అదనంగా ఉద్యానపంటలు సాగు చేపట్టినట్లు తెలిపారు అధికారులు. ఈ యేడాది 1,51,742 ఎకరాల్లో ఉద్యాన పంటల అదనపు సాగు లక్ష్యం నిర్దేశించుకున్నామన్నారు అధికారులు. పువ్వుల (ఫ్లోరీకల్చర్) రైతుల విషయంలో సరైన మార్కెటింగ్ అవకాశాలు, వాటి ప్రాసెసింగ్పైనా దృష్టిపెట్టాలని సీఎం జగన్ ఆదేశించారు.

**ఏపీఎంఐపీ పైనా సీఎం సమీక్ష**

"తుంపరసేద్యం, బిందుసేద్యం పరికరాల మంజూరులో పారదర్శకతకు పెద్దపీట వేయాలి. ఆర్బీకేల ద్వారా లబ్ధిదారుల ఎంపిక ఉండాలి. రివర్స్ టెండరింగ్కు వెళ్లడం ద్వారా కూడా రేట్లు గణనీయంగా తగ్గుతాయి. నాణ్యమైన పరికరాలు మంచి రేట్లకు ప్రభుత్వానికి, రైతులకు అందుబాటులోకి వస్తాయి. అవినీతికి తావులేని విధానంలో రైతులకు పరికరాలు అందుబాటులోకి తీసుకురావాలి" అన్నారు సీఎం జగన్.

సెరికల్చర్ సాగు-ప్రోత్సాహం

సెరికల్చర్ సాగు విధానం, ఉత్పాదకతపై అధికారులు సీఎం జగన్కు వివరాలందించారు. పట్టుగూళ్ల విక్రయాల్లో ఇ- ఆక్షన్ విధానం తీసుకొచ్చామని తెలిపారు అధికారులు. దీనివల్ల దేశవ్యాప్తంగా వ్యాపారులు కొనుగోలుచేస్తున్నారని, రైతులకు ధరలు వస్తున్నాయని తెలిపారు. 1250కి పైగా ఆర్బీకేల పరిధిలో పట్టుపురుగులు పెంచుతున్న రైతులు ఉన్నారన్నారు. వీటిపై ప్రత్యేక దృష్టిపెట్టాలన్న సీఎం.. సెరికల్చర్ సాగు ప్రోత్సాహకానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని.. రైతులకు షెడ్ల నిర్మాణంపై దృష్టిపెట్టాలని.. తద్వారా చిన్న రైతులను సెరికల్చర్ సాగులో ప్రోత్సహించినట్టవుతుందన్నారు.

ఈ సమీక్షా సమావేశంలో వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, పుడ్ ప్రాసెసింగ్ శాఖ మంత్రి కురసాల కన్నబాబు, వ్యవసాయ, సహకార, పశుసంవర్ధక, పాడిపరిశ్రామభివృద్ధిశాఖ స్పెషల్ సీఎస్ పూనం మాలకొండయ్య, హార్చికల్చర్ కమిషనర్ ఎస్ ఎస్ శ్రీధర్, ఏపీ విత్తనాభివృద్ధి సంస్థ వీసీ అండ్ ఎండీ డాక్టర్ జి శేఖర్ బాబు, ఏపీ పుడ్ ప్రాసెసింగ్ సొసైటీ సీఈఓ ఎల్ శ్రీధర్రెడ్డి, ఏపీ మైక్రో ఇరిగేషన్ ప్రాజెక్టు పీఓ డాక్టర్ హరినాథ్ రెడ్డి, వైయస్సార్ హార్టికల్చర్ యూనివర్సిటీ వీసీ డాక్టర్ టి జానకిరామ్, ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు.

# నాణ్యత విషయంలో ఎటువంటి లోటుపాట్లు రాకుండా చూడాలి

పి.హెచ్.సి.లను మరమ్మత్తులు చేయడం జరుగుతుందని వాటిలో 20 పూర్తవగా మిగిలినవి వివిధ దశలలో ఉన్నాయని తెలిపారు. జి.వి.యం సి కమీషనరు డా.జి.సృజన మాట్లాడుతూ జి.వి.యం సి పరిధిలో 147 పాఠశాలలో 59 పాఠశాలలకు నాడు నేడు పనులు పూర్తి అయ్యాయని మిగిలినవి ఫేస్ 2 తో పూర్తవుతాయని తెలిపారు. ఈ సమావేశంలో శాసన సభ్యులు తిప్పల నాగిరెడ్డి, గొల్ల బాబూరావు, కరణం ధర్మశ్రీ, కె.భాగ్యలక్ష్మి, పెట్ల ఉమా శంకర గణేష్, గుడివాడ అమరనాథ్, ఎ.పి.ఇ.డబ్ల్యూ.ఐ.డి.సి. చైర్మన్ మళ్ల విజయప్రసాద్, జాయింట్ కలెక్టరు పి.అరుణ్ బాబు, డి.ఇ.ఒ.లింగేశ్వర రెడ్డి, డి.ఎం .హెచ్.ఒ. డా.సూర్యనారాయణ, జి.వి.యం .సి., పంచాయతీ రాజ్, ఆర్.ఎండ్.బి. ఇంజనీరింగు అధికారులు హాజరయ్యారు.

# పంద్రాగస్టు వేడుకల ఏర్పాట్లను పరిశీలించిన డీజీపీ గౌతమ్ సవాంగ్

అనుమతినిచ్చినట్లు తెలిపారు. వర్షం కురిసినా పరేడ్కు అంతరాయం లేకుండా ముందస్తు ఏర్పాట్లు చేసినట్లు పేర్కొన్నారు. కరోనా వ్యాప్తిని దృష్టిలో ఉంచుకుని నిబంధనలు పాటించేలా అన్ని చర్యలు తీసుకుంటున్నామని ఆయన చెప్పారు.

# సింహగిరి కి 'ప్రసాద్' పథకం

అరుణాచలం తరహాలో సింహాచలం కొండ చుట్టూ భక్తులు గిరి ప్రదక్షణ చేసేందుకు మట్టి రోడ్డు( ట్రాక్) ఏర్పాటు చేస్తామన్నారు.లి ఇందుకు సంబంధించి కొండ చుట్టూ ప్రాంతాన్ని ఉన్నతాధికారులు పరిశీలించనున్నారని అన్నారు. ఈ పనులన్నీ త్వరలోనే ప్రారంభించి భక్తులకు అందుబాటులోకి తెస్తామని అన్నారు. లిఈక్రమంలోనే రాష్ట్రంలోని శ్రీశైలం, బెజవాడ కనకదుర్గమ్మ ఆలయం, అన్నవరం, ఆరసవిల్లి సూర్య దేవాలయంతోసహా పలు ప్రసిద్ధి చెందిన పుణ్యక్షేత్రాలను 'ప్రసాద్' స్కీమ్ లో భాగంగా అభివృద్ధి చేయాలని కేంద్రానికి ప్రతిపాదనలు పంపామని అన్నారు. రాష్ట్రంలో టెంపుల్ టూరిజం అభివృద్ధికి ప్రాధాన్యమిస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి, లేఖ రాసిన వెంటనే స్పందించిన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి రాష్ట్ర ప్రభుత్వం తరపున, ప్రజల తరపున కృతజ్ఞతలు తెలుపుతున్నానని అన్నారు. సింహాచలం ఆలయ అభివృద్ధికి, సైట్ పరిశీలనకు, అభివృద్ధి పనులకు సంబంధించి ప్రణాళికలు రూపొందిస్తామని కేంద్ర టూరిజం శాఖ అండర్ సెక్రటరీ ఎస్. ఎస్. వర్మ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పంపిన ప్రణాళికలు పరిశీలించి టూరిజం శాఖ ఇచ్చే అనుమతులతో తొలివిడతలో పనులు ప్రారంభిస్తామని అన్నారు. ఈ సమావేశంలో ఏపీ టూరిజం ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఏ.ఎల్.మల్లా రెడ్డి రెడ్డి, సింహాచలం దేవస్థానం ఈఓ సూర్యకళ, అప్పన్న ధర్మకర్తల మండలి ప్రత్యేక ఆహ్వానితులు గంట్ల శ్రీనుబాబు , టూరిజం సీఈ మూర్తి, రీజనల్ డైరెక్టర్ కె.రమణ, డివిజనల్ మేనేజర్ ప్రసాద్ రెడ్డి, ఢిల్లీ నుంచి వచ్చిన ప్రతినిధి బృందం పాల్గొన్నారు.

# ఆగస్టు 15వ తేదీన మాంసాహార విక్రయాలు నిషేధం

**- జివిఎంసి కమిషనర్ డా. జి. సృజన**



విశాఖపట్నం : భారతదేశపు స్వాతంత్ర్యదినోత్సవం సందర్భంగా మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ పరిధిలో ఉన్న మాంసాహార విక్రయాలను ఆదివారం నిషేదించడమైనదని జివిఎంసి కమిషనర్ డా. జి. సృజన తెలిపారు. మన భారతదేశపు 75వ స్వాతంత్ర్యదినోత్సవ సందర్భంగా జివిఎంసి పరిధిలోని అన్ని మాంసము, చేపలు, రొయ్యల మార్కెట్లు తదితర మాంసాహారం విక్రయించే దుకాణాలు నిషేధించడమైనదన్నారు. కావున. ప్రజలు, దుకాణదారులు సహకరించాలని కమిషనర్ పత్రికా ప్రకటన ద్వారా కోరారు. ఈ మాంసం విక్రయాలు జరగకుండా తగిన చర్యలు చేపట్టాలని ప్రధాన వైద్యాధికారిని, జోనల్ కమిషనర్లను, సహాయ వైద్యాధికారులను కమిషనర్ ఆదేశించారు.

# ఫ్యాప్టో నిరసన ప్రదర్శనను విజయవంతం చేయాలి




అచ్చుతాపురం : ప్రాథమిక విద్యను విడగొట్టొద్దని, ఉన్నత పాఠశాలలో రెండు మాధ్యమాలను కొనసాగించాలని డిమాండ్లతో నేడు కలెక్టరెట్ వద్ద చేపట్టే ఫ్యాప్టో నిరసన ప్రదర్శనలో ఉపాధ్యాయులు పాల్గొని విజయవంతం చేయాలని ఫ్యాప్టో మండల ప్రతినిధులు కోరారు. శుక్రవారం మండల కేంద్రంలో ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘాల సమాఖ్య ట ఫ్యాప్టో) కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘాల నాయకులు జి మధు (డిటిఎఫ్), సబ్బారపు నూకరాజు (యుటిఎఫ్), బి శంకరరావు (ఎపిటిఎఫ్), నానాజీ (ఎస్ టియు), వి శ్రీలక్ష్మి, జి.ఎస్ప్రకాష్, దోనీ నూకరాజు, సరళదేవి, సుభాషిణిదేవి, అరుణకుమారి, పైడి రాజు, రమేష్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# నవజాత శిశువు, చిన్నారుల మరణాలు అరికట్టాలి

## ఏపీ గిరిజన సమాఖ్య విశాఖ జిల్లా సహాయ కార్యదర్శి కూడ రాధాకృష్ణ డిమాండ్



పాడేరు : విశాఖ ఆదివాసీ ప్రాంతం లో నవజాత శిశువులు, చిన్నారుల మరణాలను అరికట్టాలని, ఏపీ గిరిజన సమాఖ్య విశాఖ జిల్లా సహాయ కార్యదర్శి కూడా రాధాకృష్ణ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.

వారు మాట్లాడుతూ విశాఖ ఆదివాసి ప్రాంతంలో జిల్లా ఆస్పత్రి , ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో సరైన వైద్యం అందక అనేకమంది నవజాత శిశువులు మృత్యు వాత పడుతున్నారని కొన్ని ఆస్పత్రులలో అత్య వసర సేవల విభాగంలో డాక్టర్ల అందుబాటులో లేకపోవడం నిర్లక్ష్యం, సరైన టైంలో వైద్యసేవలు అందక పోవడం వల్లనే అనేకమంది పసి పిల్లలు మరణాలు సంభవిస్తున్నాయని దీనికి ఉదాహరణ : పెదబయలు మండలం వనభంగి గ్రామానికి చెందిన ఐదు నెలలు బేబీ మరణించడం జరిగింది. కొన్ని ఆస్పత్రుల్లో చిన్న పిల్లల నిపుణులు లేక పోవడంతో స్థానికంగా ఉన్నటు వంటి ఆర్.ఎం.పి డాక్టర్లు ప్రైవేటు ఆసు పత్రులలో ఆశ్రయిం చడం. తెలిసి తెలియని వైద్యంతో కూడా మృత్యు వాత పడుతున్నారని దేనికి ఆదివాసి ప్రాంతంలో ప్రభుత్వాలు గుర్తించి మరణాలు అరి కట్టాలని, వారు ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ఆదివాసి ప్రాంతంలో ఎక్కువగా సరైన వైద్యం అందక, పౌష్టికాహారం లోపం వలన రక్త హీనతతో అనేక మంది చిన్నారులు మృత్యువాత పడ్డారని తక్షణమే అధికారులు ప్రభుత్వం స్పం దించి ఆదివాసీ ప్రాంతంలో అభం శుభం తెలి యని నవజాత శిశువుల, చిన్నారుల మరణాలు మరణాలను అరికట్టాలని డిమాండ్ చేశారు.

## ఎడ్ల వీధి రామాలయం లో

# సామూహిక వరలక్ష్మీ వ్రతం




ఎడ్ల వీధి రామాలయం లో కుంకుమ పూజ లో పాల్గొన్న భక్తులు

చోడవరం : పట్టణంలోని ఎడ్ల వీధి రామాలయం లో శ్రావణ మాసం తొలి శుక్రవారం సందర్భంగా సామూహిక వరలక్ష్మీదేవి పూజ కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. స్థానిక మహిళలు అధిక సంఖ్యలో కుంకుమ పూజలు పాల్గొన్నారు. ఆలయ కమిటీ వారితో పాటు దాతల సహకారంతో పూజా కార్యక్రమంలో పాల్గొన్న మహిళలకు లక్కీ డ్రా నిర్వహించి ఐదుగురు మహిళలకు చీరలను అందజేశారు. ఈ కార్యక్రమంలో గొర్ల సుధాకర్, కొట్టానా ప్రసాద్, ఆదిరెడ్డి రణధీర్, రాయపరెడ్డి ఈశ్వర రావు, మాజీ ఎంపీటీసీ సభ్యులు ఈరిలే శ్రీను, కర్రీ శ్రీను, కోన భాస్కరరావు, భక్తులు ఆలయ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## ఓ క్రిడ్జ్ ఇంటర్నేషనల్ స్కూల్ లో

# ప్రపంచ ఏనుగుల దినోత్సవం




భీమునిపట్నం: తగరపువలస మహారాజు పెట లో ఉన్న ఓక్రిడ్జ్ ఇంటర్నేషనల్ స్కూల్ విద్యార్థులు ఏనుగుల దినోత్సవం నిర్వహించారు ఈ కార్యక్రమానికి విశాఖ ఇందిరాగాంధీ జాతీయ ప్రదర్శనశాల జు క్యూ రేటర్ డాక్టర్ నందని సలేరియా హాజరయ్యారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మనమందరం ఏనుగుల ను ప్రేమిస్తా మనీ భూమి పై ఉన్న పెద్ద క్షీరదాల నీ అన్నారు వేట నివాస నష్టం మానవ ఏనుగుల సంఘర్షణ మరియు బందిఖానాలో దుర్వినియోగం పెరగడం ఆఫ్రికా ఆసియా ఏనుగుల కు ఇబ్బంద నీ తెలిపారు అడవి ఏనుగుల కు రక్షణ ఏనుగుల అక్రమ వేట వాణిజ్యాన్ని నిరోధించడానికి అమలు విధానాలను మెరుగుపరచడం ఏనుగుల ఆవాసాలను సంరక్షించడం బంధించబడిన ఏనుగులకు మెరుగైన చికిత్స జరిగినప్పుడు సహజ అభయారణ్యాల తో బంది ఏనుగులను తిరిగి ప్రవేశపెట్టడం ద్వారా ఏనుగులను కాపాడగల మనీ అన్నారు. గంధపు ఆధారిత ఉత్పత్తులను కొనుగోలు చేయకుండా ఉండాలి అని ఎవరైనా కొనుగోలు చేస్తే వారికి కూడా అవగాహన కల్పించాలని అన్నారు మనందరం ఏనుగుల దినోత్సవానికి మద్దతు చేద్దాం అని తెలిపారు ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ శైల బమ్మిడి పాటీ స్కూల్ డైరెక్టర్ అమిత్ జైన్ తదితరులు పాల్గొన్నారు.

# యువత క్రీడల్లో రాణించాలి



గాజువాక : జీవీఎంసీ 65వవార్డు భానోజి తోట లో " సీడ్స్ స్పోర్ట్స్ అకాడమీ గోల్డెన్ లయిన్స్" ఆధ్వర్యంలో 13,14,15 (03 రోజులు) కబడ్డీ టోర్నమెంట్ నిర్విస్తున్నారు. శుక్రవారం ప్రారంభమైన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా గాజువాక నియోజకవర్గ జనసేన మహిళ నాయకురాలు రెయ్యి రత్న పాల్గొని క్రీడాకారు లను పరిచయం చేసుకొని వారిని అభినందించి యువత అంత క్రీడల్లో పాల్గొని మంచి ప్రతిభ కనబర్చి రాష్ట్రానికి దేశానికి మంచి పేరు తేవాలని కొనియాడారు. అలాగే ప్రభుత్వం స్థానిక ఎమ్మెల్యే కార్పొరేటర్ చొరవ తీసుకుని క్రీడాకారులకు ఆడుకునేందుకు వారికి స్థలం కేటాయించాలని కోరారు.

ఈ కార్య క్రమంలో వార్డ్ కార్పొరేటర్ బొడ్డు నరసింహ పాత్రుడు 76వవార్డు వైస్సార్ నాయకులు దొడ్డి రమణ క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

## రేషన్‌కార్డుదారులు తప్పనిసరిగా ఈకేవైసి నమోదు చేసుకోవాలి

### మాకవరపాలెం తహశీల్దార్ రాణీఅమ్మాజి



మాకవరపాలెం : రేషన్ కార్డుల్లో ఉన్న ప్రతీ సభ్యుడు తప్పనిసరిగా ఈకేవైసి నమోదు చేసుకోవాలని మాకవరపాలెం తహశీల్దార్ రాణీఅమ్మాజి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె స్థానిక విలేకరులతో మాట్లాడారు. మండలంలో ఉన్న రేషన్ కార్డుల్లో 7376 మంది ఈకైవేసి నమోదు చేయించుకోవాల్సి ఉందన్నారు. వాలంటీర్ల ద్వారా లేదా సమీపంలో ఉన్న రేషన్ డిపోల్లో ఈకేవైసి నమోదు చేయించుకోవాలని ఆమె సూచించారు. మండలంలో 25 పంచాయతీల్లో డిజిటల్ లైబ్రరీలు ఏర్పాటు చేయడానికి పంచాయతీకి ఐదు సెంట్ల ప్రభుత్వ స్థలాలను గుర్తించాలని ప్రభుత్వం ఆదేశించిందన్నారు. ఇప్పటి వరకు 20 పంచాయతీలకు సంబంధించి ప్రభుత్వ స్థలాలను గుర్తించామని పేర్కొన్నారు. ఇంటి స్థలం కోసం అర్జీ పెట్టుకున్న వారి అర్హతలను పరిశీలించి 90 రోజుల్లోగా ఇంటి స్థలం మంజూరు చేయాలని ప్రభుత్వ నిబంధనల మేరకు మండలంలో 76 మందికి ఇంటి స్థలాలు మంజూరు చేయనున్నట్లు ఆమె తెలిపారు. అదే విధంగా మిల్క్ సెంటర్ల ఏర్పాటు కోసం సచివాలయాల వారీగా ప్రభుత్వ స్థలాలను గుర్తించి ఉన్నతాధికారులకు నివేదికలు అందజేస్తున్నామన్నారు. స్థల పరిశీలన జరుగుతుందని ఆమె తెలిపారు.

## గాజువాకలో

# 75వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలలో పాల్గొనండి

### - కె.ఎన్.ఆర్ పిలుపు



గాజువాక : 75వ స్వాతంత్ర్య దినోత్సవ కార్యక్రమాన్ని ఆగష్టు 15వ తేదీన పాత గాజువాక కూడలిలో ఘణంగా నిర్వహిస్తామని జై భారత్ అసోషియేషన్ సంస్థ ప్రతినిధి కిషోర్ తెలిపారు. ఆ కార్యక్రమానికి ముఖ్య అతిదిగా బీజేపి గాజువాక నియోజకవర్గ కో-ఆర్డినేటర్ కరణంరెడ్డి నరసింగరావు,ఇతర పెద్దలను ఆహ్వానించామని, ఈ కార్యక్రమంలో అందరూ పాల్గొని విజయవంతం చేయాలని కే.ఎన్.ఆర్ కోరారు. కార్యక్రమంలో ..

నాయకులు బాటా శ్రీను, దీనంకొండ కృష్ణంరాజు, సిరసపల్లి నూకరాజు, గూటూరు శంకరరావు ,రోహిణి,పుష్పలత,ప్రసాద్ శర్మ, పావని, ప్లీడర్ ఈశ్వరరావు,సంతోష్ కుమార్, శ్రీనివాసరావు ,దుర్గ, లంకేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# పార్టీకి, ప్రజలకు న్యాయసేవలు చేస్తా

## పార్లమెంట్ లీగల్ సెల్ అధ్యక్షుడు, న్యాయవాది కరణం కృష్ణ



విశాఖపట్నం : పార్టీతో పాటు, ప్రజలకు న్యాయ సేవలు అందిస్తానని వైఎస్ఆర్ సీపీ విశాఖపట్నం పార్లమెంట్ లీగల్ సెల్ అధ్యక్షుడు, న్యాయవాది కరణం కృష్ణ పేర్కొన్నారు. పూలేసేన, బిఎకె లా చాంబర్స్ సంయుక్త ఆధ్వర్యంలో విశాఖ డాబాగార్డెన్స్ లోని బిఏకె లా చాంబర్స్ లో,లీగల్ సెల్ అధ్యక్షునిగా నియమితులైన కరణం కృష్ణ అభినందన సభ జరిగింది.ఈ సందర్భంగా కృష్ణ మాట్లాడుతూ...అభినందన సన్మానంతో తన బాధ్యత మరింత పెరిగిందని అన్నారు. న్యాయవాదుల సమస్య లను అధిష్టానం దృష్టికి తీసుకెళ్తానన్నారు. ఈ సందర్భంగా పూలేసేన చీఫ్ ప్యాట్రన్,ఏపీ స్టేట్ బార్ కౌన్సిల్ మెంబర్ బైపాఅరుణ్ కుమార్, పూలేసేన వ్యవస్థాపక అధ్యక్షుడు కదిరి రాము, ఏపీ బార్ కౌన్సిల్ వైస్ చైర్మన్ ఎస్.కృష్ణమోహన్, విశాఖ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు జి ఎం రెడ్డి,55 వ వార్డు కార్పొరేటర్, జివిఎంసి స్టాండింగ్ కమిటీ సభ్యురాలు శశికళ,వెల్ఫేర్ పార్టీ ఆఫ్ ఇండియా రాష్ట్ర అధ్యక్షుడు ఐఎం అహ్మద్, విశాఖ ఎస్సీ, ఎస్టీ న్యాయవాదుల సంఘం అధ్యక్షుడు వాగుపల్లి చిన్నారావు, వందనం చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థా పకుడు, న్యాయవాది పైలా శ్రీనివాసరావు, అంబేద్కర్ ఆలోచన ఫౌండేషన్ విశాఖపట్నం కన్వీనర్ తిగురుపల్లి బోసు బాబు, లాయర్ ఫోరం ఫర్ సోషల్ జస్టిస్ అధ్యక్షుడు గుడిపల్లి సుబ్బారావు, భీమ్ సేన్ ప్రతినిధి కుంచే మధు, న్యాయవాది శామ్యూల్, శ్యామ్, వివిఎల్ కోటేశ్వరరావు,పిల్లి శ్యాం, మధుపాడ శారదా తదితరులు పాల్గొని ప్రసంగించారు. పలువురు న్యాయవాదులు, సామాజిక కార్యకర్తలు, బీసీ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని అభినందించారు.

## కన్యకాపరమేశ్వరి ఆలయంలో

# శ్రావణమాస పూజలు



విశాఖపట్నం : పాతనగరం కురుపాం మార్కెట్ ప్రాంతంలో కొలువైయున్న శ్రీ కన్యకాపరమేశ్వరి అమ్మవారి ఆలయం లో శ్రావణమాసం మొదటి శుక్రవారం సందర్భంగా అమ్మవారికి విశేష అభిషేకాలు, అర్చన, పూజలు నిర్వహించి అమ్మవారికి రంజిత వస్త్రాలంకరణ (వెండి చీర) అలంకరణ జేసి భక్తులకు దర్శనం కల్గించినట్లు ఆలయ సంఘం అధ్యక్ష కార్యదర్శులు శ్రీయుతులు పెనుగొండ వెంకట చంద్రశేఖర్, దోమా వెంకట బాలాజి కుమార్ లు తెలిపారు.ఆలయ గర్భగుడిలో కన్యకాపరమేశ్వరి అమ్మవారి మూలవిరాట్ కు తెల్లవారుజామున క్షీరాభిషేకం, వివిధ రకాల పండ్లరసములతో సహా 108 రకాల ద్రవ్యములతో ప్రత్యేక అభిషేకం గావించి 108 స్వర్ణపుష్పములతో మరియు వివిధరకాల పుష్పముల తో సుందరంగా అలంకరణ జేశారు. భక్తజనులందరి సంక్షేమార్ధం, కరోనా నిర్మూలనార్ధం విశేషపూజలు ఆలయ అర్చకులు ఆర్‌బిబి కుమార్ శర్మ జేసినట్లు తెలిపారు. లికోవిడ్ ఆంక్షలు అమలవుతున్న ప్రస్తుత తరుణంలో భక్తుల భద్రత దృష్ట్యా ఈ సంవత్సరం మహిళలచే సామూహిక కుంకుమ పూజలు నిర్వహించలేదని తెలిపారు.లి దేవస్థానం సంఘం మహిళా విభాగం సభ్యులు దేవాలయ ప్రాంగణంలో శ్రీలలితా సహస్రనామాలు, అష్టలక్ష్మి స్తోత్రం, లక్ష్మీ అష్టకం లు సామూహిక పారాయణం జేశారు. భక్తులందరూ తమ తమ ఇళ్ళలోనే అమ్మవారి పూజానంతరం ఆలయంలో అమ్మవారి దర్శనానికి రావాలని సూచించిన విధంగా మాస్క్ లు ధరించి వచ్చిన భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా సామాజిక దూరం పాటించి అమ్మవారి దర్శనం కల్గించారు.

## ఓటరు గుర్తింపు కార్డు

# ఆన్‌లైన్‌లో డౌన్‌లోడ్ చేసుకోండి

భీమునిపట్నం : భారత ఎన్నికల సంఘం వారి ఆదేశాలు ప్రకారం నవంబర్ 2020 తరువాత కొత్త గా ఓటరు గుర్తింపు కార్డు కొరకు దరఖాస్తు చేసుకొని నమోదు చేసుకున్న ఓటర్ల తమ ఓటరు గుర్తింపు కార్డు (%వ-జూ×జ%) ఈ రోజు అనగా 14 వ తేదీన ఉదయం 11 గంటల నుండి 12 గంటల వరకు ఒక గంట పాటు వెబ్ సైట్ %షష.అజంజూ.అఅ% ద్వారా వారు ఓటరు గుర్తింపు కార్డు పొందుటకు ధరఖాస్తు చేసినప్పుడు ఇచ్చిన మొబైల్ నెంబర్ ద్వారా ఓటరు వారి యొక్క మొబైల్ నందు స్వయం గా డౌన్ లోడ్ చేసుకొనే అవకాశాన్ని కల్పించారని కావున భీమిలి నియోజక వర్గ పరిధిలో కొత్త గా ఓటరు గుర్తింపు కార్డు పొందిన ప్రీతి యొక్క ఓటరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎలక్షన్ డిటి ఎం సువర్ణ బాయి తెలిపారు.

# మద్యం విక్రయిస్తున్న ఇద్దరు అరెస్టు



పట్టుబడ్డ మద్యం బాటిళ్లు

గొలుగొండ : అక్రమంగా మద్యం విక్రయిస్తున్న ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నామని గొలుగొండ స్పెషల్ ఎన్‌ఫోర్స్ మెంట్ బ్యూరో ఇన్‌స్పెక్టర్ రాజారావు చెప్పారు. గొలుగొండ ఎస్ఇబి పరిధిలోని నాతవరం మండలంలో గునుపూడి గ్రామానికి చెందిన కొరుప్రోలు ప్రసాద్ వద్ద అక్రమంగా నిల్వ ఉంచిన 11 మద్యం సీసాలను స్వాధీనపరుచుకున్నామని చెప్పారు. అలాగే మండల కేంద్రమైన నాతవరంలో ఎస్.వెంకట్‌లక్ష్మి వద్ద అక్రమంగా నిల్వ ఉంచిన 20 మద్యం సీసాలను స్వాధీనపరుచుకున్నామని చెప్పారు. వీరువురిపై కేసు నమోదు చేశామని చెప్పారు. వీరివద్ద స్వాధీనపరుచుకున్న మద్యం సీసాలతో పాటు ఇరువురిని గొలుగొండలో ఉన్న తమ స్టేషన్‌కి తరలించామని చెప్పారు.

# తల్లిపాల వారోత్సవాలపై ర్యాలీ



గొలుగొండ : తల్లిపాలు వారోత్సవాలు ముగింపులో భాగంగా శుక్రవారం గొలుగొండ మండలం చిన్నయ్యపాలెం అంగన్వాడి కేంద్రం వద్ద తల్లిపాలు ప్రాముఖ్యత పై అంగన్వాడీ కార్యకర్త ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది పిల్లల తల్లులు పాల్గొన్నారు.

# విజయభాను సంపాదకీయం

## మత్తులో యువత చిత్తు

ఒకప్పుడు యువత మద్యపానం, ధూమపానం తదితర చెడు వ్యసనాలపాలై ఆరోగ్య, ఆర్థిక సమస్యలతో సతమతమయ్యేవారు. ఇప్పుడు యువతలో మాదక ద్రవ్యాల వినియోగం పెరుగుతోంది. దీనివల్ల వీరికి తాత్కాలిక ఆనందం కలుగుతున్నా...వాస్తవ పరిస్థితుల నుంచి తప్పించుకోడానికి ఉపయోగపడుతున్నా...అది ఇంటిని, ఒంటిని, కుటుంబాన్ని ధ్వంసం చేస్తుంది. నిజానికి ఇది ఒక వ్యసనం కింద మారనంత వరకూ ఇందులోంచి బైట పడడం అంత కష్టమేమీ కాదు. ఆఫ్ఘనిస్తాన్, మయన్మార్, కొలంబియా, మెక్సికో, పాకిస్తాన్‌తో పాటు ఇండియాను మాదక ద్రవ్య వాణిజ్య కూడలిగా అమెరికా ప్రభుత్వ నివేదిక ఒకటి గతంలో పేర్కొంది. అమెరికా డ్రగ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఏజెన్సీ, బ్రిటన్ జాతీయ నేర విభాగం, రాయల్ కెనడియన్ మౌంటెడ్ పోలీస్, ఆస్ట్రేలియా మాదక ద్రవ్య నియంత్రణ విభాగాలు ఎక్కడికక్కడ ఉచ్చు బిగిస్తుండటం వల్ల దక్షిణ అమెరికా లోని మత్తు పదార్థాల తయారీ ముఠాలు భారత్ వైపు దృష్టి సారిస్తున్నట్లు విశ్లేషణలు స్పష్టం చేస్తున్నాయి. వాటి ఎజెండాను అమలు కానిస్తే దేశానికి అంతకు మించిన విపత్తు మరొకటి ఉండదు.

ఇటీవల మన సినీ పరిశ్రమకు కూడా మాదక ద్రవ్యాల వినియోగంతో సంబంధాలు వున్నాయనే వార్తలు వచ్చాయి. 2020 ప్రపంచ డ్రగ్ నివేదిక ప్రకారం ప్రపంచ వ్యాప్తంగా 269 మిలియన్ ప్రజలు 2018 నాటికి మాదక ద్రవ్యాలు వినియోగిస్తున్నట్లు తేలింది. 2009తో పోల్చుకుంటే ఇది 30 శాతం ఎక్కువ. హైదరాబాద్, ముంబై వంటి మహా నగరాలలో యువత డ్రగ్స్‌కి బానిసలు అవుతున్నారు. ఓటమిని తట్టుకోలేక, చదువులు బుర్రకు ఎక్కక, చెడు స్నేహాలు...వంటి అనేక కారణాల వల్ల వీరు మాదక ద్రవ్యాలకు అలవాటు పడి తమ విలువైన కాలాన్ని, ఆరోగ్యాన్ని, జీవితాన్ని కోల్పోతున్నారు. వీరు ప్రారంభంలో సరదాగా డ్రగ్స్ తీసుకొంటారు. లేదా ఎవరైనా వీరికి అలవాటు చేస్తారు. కొన్ని విద్యాలయాలు కూడా డ్రగ్స్ వినియోగ కేంద్రాలుగా మారుతున్నాయి. విదేశాల నుంచి కూడా మన దేశానికి డ్రగ్స్ అక్రమ రవాణా జరుగుతోంది. కొకైన్ వంటి నిషేధిత డ్రగ్స్ నుండి మరికొన్ని అనుమతి ఉన్న మందులను కూడా అవసరం లేకపోయినా వాడటం, లేదా పరిమితికి మించి వాడటం వల్ల తీవ్ర స్థాయిలో మానసిక సమస్యలు వస్తాయి. విచక్షణ కోల్పోతారు. మెదడు, నాడీ వ్యవస్థపై తీవ్ర చెడు ప్రభావం పడుతుంది. ఫలితంగా మాదక ద్రవ్యాలకు అలవాటు పడ్డవారు హింసాత్మక ప్రవృత్తిని పెంచుకుంటారు. కొన్నిసార్లు ఆత్మహత్యకు పాల్పడతారు.

మత్తు పదార్థాలను వినియోగించడం వల్ల వచ్చే నష్టాలను వివరించడానికి ఐక్యరాజ్యసమితి ప్రతి ఏటా అవగాహనా కార్యక్రమాలను నిర్వహిస్తుంటుంది. పాఠశాల స్థాయిలో తప్పనిసరిగా పిల్లలపై తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల పర్యవేక్షణ ఉండాలి. ప్రభుత్వాలు కూడా యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలి. విద్యాలయాల్లో యువతకు కౌన్సిలింగ్ ఇవ్వాలి. మాదక ద్రవ్యాల అక్రమ రవాణాపై గట్టి నిఘా ఏర్పాటు చేయాలి. తద్వారా కొంత వరకు ఈ సమస్యను అధిగమించవచ్చు.

# అవయవ దానం చేయండి -ప్రాణదాతలు కండి

*నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి*




విశాఖపట్నం : అవయవ దానం చేసి మరో వ్యక్తికి ప్రాణదాత అవ్వాలని నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి ప్రజలకు పిలుపునిచ్చారు. నేడు ప్రపంచ అవయవదాన దినోత్సవ సందర్భంగా విమ్స్ ఆస్పత్రి ఆధ్వర్యంలో వై.ఎం.సి.ఏ వద్ద ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ అవయవ దానం మహత్తరమైన దానం సందర్భ సార అన్నదానం విద్యాదానం గొప్పది అని భావించిన అంతకుమించిన ఫలితాన్ని అవయవదానం ఇస్తుంది. బ్రతికుండగానే పదిమందికి సాయం చేసిన మనిషి మరణాంతరం మరో పది మందికి పునర్జన్మ ఇచ్చే అవకాశం అవయవదానం కల్పిస్తుంది. ప్రతి ఒక్క సామాన్యుడు సైతం మానవత్వంతో ఆలోచిస్తే మరణపు చెరువు లో ఉన్న వారికి పునర్జన్మ ప్రసాదించ వచ్చు అలాంటి అద్భుత అవకాశం మహోత్సవ భాగ్యం అవయవదానం సొంతం. మన రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు జగన్మోహన్ రెడ్డి గారు పలు రకాల చర్యలు అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేసినప్పటికీ కూడా పలు రకాల అపోహలు అవగాహన లేని కారణంగా ఆశించినంత మేర స్పందన రావడం లేదు. మరణానంతరం మన అవయవాలను మరొకరికి దానం చేసినందువలన వారి ప్రాణం పోసిన వారు అవుతావని, వారి కుటుంబంలో వెలుగు నింపిన వారం అవుతావని, అందుకు ప్రతి ఒక్కరూ అవయవ దానం చేయాలని ఎటువంటి మూఢనమ్మకాలకు అపోహలకు పోకుండా యువత ముందుకు రావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో విమ్స్ డైరెక్టర్ డాక్టర్ రాంబాబు, అవయవ దాన అధ్యక్షులు సీతామహాలక్ష్మి మరియు తదితరులు పాల్గొన్నారు

# సమకవి సమయం

## భక్తి మార్గం - దైవ సంకల్పం

పారిపోతే ఊరుకోరు ఊరువారు
పరుపరుగున పట్టుకుంటు దేవుడుని
రోజువారి దేవుడంటే ప్రేమతో
ప్రేమ ప్రజలు కళ్ళల్లో దేవుడని.
చెప్పింది చేస్తున్న దినంవారి
శిరస్సొంచి మొక్కుతున్న రోజువారి
మలినమును తీసేసి
మనసు నిండ మంచిని నింపేసి.
విశ్వమంత మీరేగ
ఎండ, వాన, గాలి, మీదేగ
నిము నిముషం కదలికలో
అడుగడుగున నడకల్లో
దేవుడే - దేవుడు.
ఇబ్బంది పుచ్చుకుంటు
కళ్ళ కందు కున్నవారు
ప్రాప్తిని మొక్కుకుని
దేవ, దేవ అనుకుని
ప్రాప్తిని మెచ్చుకో...
ఇబ్బంది దేవుడని మొక్కుకో...
చేసింది ఎంతైన
శ్రమ హెచ్చని నొచ్చుకోకు
భాగ్యాన్ని యిచ్చినోడు
భగవంతుడుని వేడుకో.
నిత్యం, సత్యం నీ వెంటే
ఆ వెంబడి నడక నీవంటు
అందులోన ఎంతైన దాగుంది
పరమాత్మ, పరమావధి, అందుంది.
సర్వం శక్తిలోన మహిమే
అణువంతకానొస్తే-
మహా మనిషైతేనే;
ఆ శక్తిని సమాజానికివ్వాలి
సమాజం మార్పుకు-
శ్రమనెంతైన మోయాలి.
మీలో వున్నది ఎంతైన
అది నిలుపుకో, మంటుంది దైవం
అదియే పరమావది శక్తుంది
మీకు తోడుగ దైవముంటుంది.

... కవితా రచన
మజ్జి శ్యామసుందరరావు

# వియ్యాపు చిన్నాకు పలువురు అభినందనలు



పరవాడ మండలం తెలుగుదేశం పార్టీ నూతన అధ్యక్షులు వియ్యాపు చిన్న గౌరవంగా మాస్టర్ని కలవడం జరిగింది. మండల అధ్యక్షులు చిన్న ని సత్కరించి మండలం లో తెలుగుదేశం పార్టీ బలోపేతానికి కృషి చేయాలని పైలా సన్యాసిరావు, మాస్టర్ అన్నారు. తెలుగుదేశం పార్టీ నాయకులు అభినందించారు.



తాడేపల్లిలో రెడ్డి కార్పొరేషన్ చైర్మన్ గా ప్రమాణ స్వీకారం చేస్తున్న సత్యనారాయణ రెడ్డిని అభినందించిన టీటీడీ చైర్మన్ వైవి సుబ్బారెడ్డి.

# విశాఖ నుండి మరో సూపర్ హిట్ నిర్మాత కావాలి

*- స్టార్ మేకర్ సత్యానంద్*







విశాఖ సిటీ ( కల్చరల్ ) : ప్రముఖ యాంకర్ , ఈవెంట్ డైరెక్టర్ వీరుమామ నిర్మాత గా తీస్తున్న మొదటి సినిమా ఆడిషన్స్ ఘనంగా జరిగాయి , ఆన్లైన్ లో 630 మంది పాల్గొనగా అందులో 60 మందికి విశాఖ లో ఆడిషన్స్ నిర్వహించారు. పూర్తిగా కాలేజీ నేపథ్యంలో , కుటుంబ విలువలను యువత కోసం దర్శకులు బాబీ చేతులు మీదగా తెరకెక్కుతున్న ఈ సినిమా ఆడిషన్స్ కు ముఖ్య అతిథిగా స్టార్ మేకర్ సత్యానంద్ విచ్చేసారు. అనంతరం సత్యానంద్ మాట్లాడుతూ వీరుమామ , రతన్ రాజు నిర్మిస్తున్న ఈ సినిమా తప్పకుండ విజయం సాదిస్తుందని , ఒక కొరియోగ్రాఫర్ ను దర్శకులు గా పరిచయం చేస్తున్న ఈ సినిమా తో వీరుమామ తప్పకుండ ఒక పెద్ద నిర్మాత గా ఎదుగుతారని అన్నారు. మరో నిర్మాత రత్న రాజు మాట్లాడుతూ మంచి కథాంశంతో ఈ సినిమా ఉంటుందని అన్నారు.

శుక్రవారం జరిగిన ఈ ఆడిషన్స్ నుండి కొంత మందిని సినిమా ప్రపంచానికి పరిచయం చేయబోతున్నామని వీరుమామ తెలిపారు . కార్యక్రమం లో సన్ కాలేజీ ఆశ జాస్తి , సురేష్ , మేనేజర్ ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

# సన్మార్గమే నిర్దేశం కావాలి



**నిర్దేశం** అనే పదానికి చూపించు, ఆజ్ఞాపించు, సూచించు అని అర్థాలున్నాయి. నిర్దేశకుడు అంటే ఆజ్ఞాపించువాడు, చూపించువాడని అర్థం. దేనిని చూపాలి? ఏం ఆజ్ఞాపించాలి..? అనేవి ఆయా వ్యక్తుల వ్యక్తిత్వాన్ని నిర్దేశిస్తుంది. గీతలో అర్జును డికి మార్గోపదేశం చేయడంతో పాటు తానే మార్గ నిర్దేశం అయ్యాడు కృష్ణ భగవానుడు. ఈ జగత్తులో ప్రతి మానవుడు తాను జీవించే విధానం లేదా కర్మల ద్వారా సమాజాన్ని ప్రేరేపిస్తుం టాడు. కొందరు రచనల ద్వారా, మరికొందరు కళల ద్వారా, ఇంకొందరు వృత్తిద్వారా మార్గనిర్దేశం చేస్తూనే ఉన్నారు. ప్రకృతిలోని ఇతర జీవరాశులు సైతం తమదైన శైలిలో మార్గనిర్దేశం చేస్తుంటాయి.

సత్యయుగంలో మానవులు షోడష కళలతో సర్వ శ్రేష్టంగా జీవించేలా దేవతలు మార్గనిర్దేశం చేశారు. తేత్రాయుగంలో సైతం మానవులు గౌరవం, సోదరభావంతో మెలుగుతూ సామాజిక విలువలను ఉన్నతపథంలో నిలిపారు. ద్వాపర యుగంలో భక్తిమార్గం సమాజానికి సరైన దిశా నిర్దేశం చేసింది. రుషులు, మునులు, తపోధ నులు.. పరమాత్ముడి గుణగణాలను తెలియజేస్తూ ఎన్నో కావ్యాలను వెలువరించారు. ధర్మగ్రంథాలుగా ప్రాచుర్యం పొందిన ఈ కావ్యాలు నేటికి సామాన్య మానవులకు సైతం మార్గ నిర్దేశం చేస్తున్నాయి.

సాంఘిక జీవనంలో భాగంగా ఉన్న మనం.. ఆ సమాజానికి కీడు తలచడం సరికాదు. ప్రాణికోటి శుభం కోరే పరమాత్ముడి సంతానంగా ఉన్న మనం.. అశుభం కోరడం సమంజసం కాదు. ఎన్ని కష్టాలు ఉన్నా.. మనసా, వాచా, కర్మణా మంచినే కోరాలి. పరమ శివుడు నిర్దేశించిన శ్రీమతం ద్వారా సర్వ సమాజానికి అంతా మంచే జరుగుతుంది. మానవ జీవితంలో ఎదురయ్యే సమస్యలు యుద్ధంలాంటివైతే.. వాటిని ఎలా గెలువగలమో నిర్దేశిస్తూ మరొకరికి మార్గదర్శనం చేయాలి. పలాయనవాదులను చరిత్ర అసమర్థులుగా తేల్చి చెప్పింది. కష్టనష్టాలకోర్చి ముందుకు సాగేవాడే సమర్థుడు. అందుకే స్వామి వికేకానందుడు సమర్థవంతులైన కొందరి జీవితమే చరిత్ర అని వ్యాఖ్యానించారు. బీదవాడుగా జన్మించడం తప్పుకాదు. పేదవాడిగా మరణించడమే తప్పు అంటూ ఓ కవి నిర్దేశించారు. దీన్ని సార్థకం చేసుకున్నవారే సమర్థులు. అలాగని ప్రతి ఒక్కరూ ధనవంతులై పోవాలని కాదు. స్వయంకృషితో ఎదగాలని కవి భావం. ప్రతి వ్యక్తీ తన కుటుంబ పోషణకు సరిపడా ధనం ధర్మమార్గంలో సంపాదించాలి. కాని, అవసరాల కోసం పక్కవాడి పొట్ట కొట్టకూడదు. మాయమాటలు చెప్పి సాయం పొందడం అనైతికం. బీదరికం అనేది జీవిత సామర్థ్యం నిరూపించుకోవడానికి అందిన వరంగా భావించాలి. అందుకు తగ్గట్టుగా ధర్మబద్ధమైన మార్గాన్ని నిర్దేశించుకోవాలి. ఈశ్వరీయ జ్ఞాన యోగాల సంపదను సముపార్జించ కుండా శరీరం వదలడం అంటే మీ జీవనయానం సరైన దిశలో సాగలేదనే అర్థం.

వేదాలు, పురాణాలు, ఇతిహాసాలు ఏది మంచి, ఏది చెడు తెలియజేస్తూ మనుష్యులను ముందుకు నడిపిస్తు న్నాయి. ఆదికాలం నాటి మానవ జీవన విధానం వేదాలలో అక్షర రూపమైందా..? వేదాక్షర రూపాన్ని మానవులు పాత్రగా పోషించి ఇతిహాసం అని అంటున్నారా..? అనేది అసలు ప్రశ్న. అయితే ఈ రెండూ ఒకే చక్రంలో తిరుగుతున్నాయి. ఇందులో ఏది ముందు, ఏది తర్వాత అన్న భేదం లేదు. ఈ రెండూ మనుష్య జాతిని సరైన మార్గంలో నడిపిం చడానికి పరమాత్ముడు సృష్టించిన అద్భుతమైన శక్తులే.

# సంకీర్తన



### కరోనా మూడో దశ విజృంభిస్తున్న వేళ

# ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలి

## - బీజేపీ నేత కెఎన్ఆర్



గాజువాక : ప్రభుత్వ ఆసుపత్రిలలో చేరే రోగులకు మంచాలు లేక అవస్థలు పడుతున్న వారికోసం సీడ్స్ సంస్థ ఆర్థిక సహాయంతో భారతీయ జనతాపార్టీ గాజువాక నియోజకవర్గ కో ఆర్డనేటర్ కరణం రెడ్డి నరసింగరావు ఆద్వర్యంలో శుక్రవారం 4 కోవిడ్ మంచాలను గాజువాక గవర్నమెంటు ఆసుపత్రి సిబ్బంది సూరప్పడుకు అలాగే పెద గంట్యాడ గవర్నమెంటు హాస్పటల్ డా.సుకన్యకు 2 మంచాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో కె ఎన్ ఆర్ మాట్లాడుతూ కరోన 3 వ దశను ఎదుర్కొనేందుకు ముందస్తు జాగ్రత్తగా సీడ్ సంస్థ రాష్ట్ర ప్రతినిధి గౌరి ప్రసాద్ సహకారంతో బీజేపి నాయకుల ఆధ్వర్యంలో ఇస్తున్నందుకు ధన్యవాదాలు తెలిపారు. సంస్థ ప్రతినిధి గౌరి ప్రసాద్ మాట్లాడుతూ ఇప్పటికే తమ సంస్థ నుండి కే.ఎన్.ఆర్ ఆద్వర్యంలో గాజువాకలో 12 మంచాలను ప్రభుత్వ ఆసుపత్రులకు అందజేయడం జరిగిందని చెప్పారు. త్వరలో గవర్నమెంటు స్కూలు పిల్లలకు వ్యాది నిరోదక శక్తిని పెంపొందించే పౌష్టికాహార కిట్లను కూడ కరణంరెడ్డి నరసింగరావు ఆద్వర్యంలో గాజువాక నియోజకవర్గంలో తమ సీడ్ సంస్త ద్వారా అందజేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో...

జిల్లా ఉపాధ్యక్షులు దీనంకొండ కృష్ణంరాజు, బాటా శ్రీను, గూటూరు శంకరరావు, సిరసపల్లి నూకరాజు, గూటూరు శంకర రావు, ముసలయ్య ,ప్లీడర్ ఈశ్వరరావు, పుష్ప లత, ప్రసాద్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

---

# ప్రజలకు మెరుగైన సేవలు అందించాలి

## - జాయింట్ కలెక్టర్ వేణుగోపాల్ రెడ్డి



పరవాడ : ప్రజలు అందరికీ మెరుగైన సేవలు అందించాలి అని రెవెన్యూ మరియు అర్ బికె జాయింట్ కలెక్టర్ వేణుగోపాల్ రెడ్డి తెలిపారు. శుక్రవారము అయన పరవాడ 1మరియు 2,కలపాక, భరణికం సచివాలయాలును అకస్మిక తనిఖీ చేశారు.

అనంతరము సచి వాలయ సిబ్బంది హాజరుపట్టికను సిబ్బంది యొక్క పనితీరును అడిగి తెలుసుకున్నారు. ఇ-సేవలు కోసము దరఖాస్తులు కోసం ఆరా తీశారు. సర్కార్ అందిస్తున్న సంక్షేమ పథకాలు లబ్ధిదారులు అందరికీ అందేలా కృషి చేయాలి అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్ పిడిఒ హేమసుందర్ రావు, తహశీల్దార్ బివిరాణి, అర్ఐ రామారావు, విఆర్వో కమలా కుమారి, కార్యదర్శిల ఎఅచ్యుతరావు, యమ్ సుభాష్ మరియు సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

---

# పేద విద్యార్థులకు ఎస్.ఓ.ఎస్ చిల్డన్స్ విలేజ్

## కుటుంబ బలోపేత కార్యక్రమం ద్వారా పుస్తకాలు బ్యాగ్స్ పంపిణీ




భీమునిపట్నం : ఎస్.ఓ.ఎస్ చిల్డన్స్ విలేజ్ కుటుంబ బలోపేత కార్యక్రమం ద్వారా రౌతుల పాలెం మరియు అన్నంపేట విద్యార్థులకు సుమారు 230 మంది కి 345000 విలువగల స్కూల్ బ్యాగ్లు నోట్ పుస్తకాలు స్టేషనరీ లను రేవిడి హై స్కూల్ హేడ్ మాస్టర్ మరియు కాంప్లెక్స్ చైర్మన్ డాక్టర్ రామిరెడ్డి చేతులు మీదుగా పంపిణీ చేశారు. అనంతరం పిల్లల హక్కులు రక్షణ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థికి సహజమైన తెలివి తేటలు ఉంటాయని కష్ట పడి చదివే విద్యార్థులు బాగా ప్రతిభావంతులు అవుతున్నారని ఎస్ఓఎస్ లాంటి స్వచ్ఛంద సేవా సంస్థలు చేస్తున్న సేవలను సద్వినియోగం చేసుకొని మంచి భవిష్యత్ ను పొందాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్య క్రమంలో రౌ తుల పాలెం స్కూల్ హెచ్ ఎం యు శ్రీరాములు ప్రోజెక్ట్ ఇన్ ఛార్జ్ కె దుర్గ రాజు, కో ఆర్డనేటర్ వి సత్యనారాయణ హై స్కూల్ ఒకేషనల్ టీచర్ వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

---

### పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్, ఇండో జర్మన్ ఇన్సిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ నైపుణ్యాభివృద్ధి కార్యక్రమం

# 500 మంది విద్యార్థులకు శిక్షణ



విశాఖపట్నం : పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్, ఇండో జర్మన్ ఇన్సిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ విశాఖపట్నంలో నైపుణ్యాభివృద్ధి కార్యక్రమం కింద 500 మంది విద్యార్థులకు శిక్షణ ఇస్తుంది పవర్ ఫైనాన్సు యొక్క కార్పొరేట్ సోషల్ రెస్పాన్సుబులిటి క్రింద సమగ్ర శిక్షణ 400 మంది విద్యార్థులను ప్రముఖ సంస్థలతో నియమించడానికి దోహద పడుతుంది. పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్, విద్యుత్ రంగంలో దేశంలోని ప్రముఖ నాన్ బ్యాంకింగ్ ఫైనాన్సు కంపెనీ, ఇండో జర్మన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ అడ్వాన్స్డ్ టెక్నాలజీ సంయుక్తంగా విద్యార్థుల కోసం నేడు 'స్కిల్ డెవలప్మెంట్ ట్రైనింగ్ ప్రోగ్రామ్' లో కోర్సు విజయవంతంగా పూర్తి చేసిన విద్యార్థులకు సర్టిఫికెట్ లను పంపిణీ చేయడం జరిగింది. ఈ ముగింపు ఉత్సవం కంచరపాలెం ఇండస్ట్రీయల్ ఐజిఐటి కార్యాలయంలో నిర్వహించడం జరిగింది. ఈ ముగింపు వేడుకలలో ప్రభాకర్ దాస్, ఛీఫ్ జనరల్ మేనేజర్, పవర్ ఫైనాన్సు కార్పొరేషన్ , రామలింగేశ్వర్ రాజు, జనరల్ మేనేజర్, డిస్ట్రిక్టు ఇండస్ట్రీస్ సెంటర్ మరియు స్పెషల్ ఆఫీసర్, ఇమదోజర్మన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (పరిశ్రమలు మరియు వాణిజ్యం విభాగం, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం) మరియు బి .వినోద్ కుమార్, ఇతర పవర్ ఫైనాన్సు కార్పొరేషన్ మరియు ఇండోజర్మన్ ఇనిస్టిట్యూట్ అఫ్ అడ్వాన్సుడు టెక్నాలజీ అధికారులు. కాలేజీ ప్రాంగణంలో చెట్ల పెంపకం కార్యక్రమంతో వాలిడిక్టరీ కార్యక్రమం ప్రారంభమైంది మరియు దాని తర్వాత సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహింతడం జరిగింది. యువతకు నైపుణ్య శిక్షణ ఇవ్వడానికి పవర్ ఫైనాన్సు యొక్క కార్పోరేట్ సోషల్ రెస్పాన్సు బులిటి లే భాగంగా, మొత్తం 500 మంది విద్యార్థులు విజయవంతంగా శిక్షణ పొందారు, దాదాపు 400 మంది విద్యార్థులు ఇప్పటికే అశోక్ లేలాండ్, రాయల్ ఎన్ఫీల్డ్, ఆల్స్టామ్ మరియు ష్నైడర్ ఎలక్ట్రికల్స్ ప్రైవేట్ లిమిటెడ్ వంటి ప్రముఖ సంస్థలతో ఉద్యోగ నియామకాలు పొందారు. విద్యార్థులు సిఎన్ సి మెషిన్ ఆపరేటర్లు, డొమెస్టిక్ మరియు ఇండస్ట్రియల్ ఎలక్ట్రీషియన్స్, సోలార్ టెక్నీషియన్స్ మరియు వెల్డింగ్ టెక్నాలజీలలో శిక్షణ పొందారు. కుట్టు యంత్రాల శిక్షణ ముఖ్యంగా మహిళలకు ఇవ్వడం జరిగింది. ఈ ప్రాజెక్ట్ విజయవంతంగా అమలు చేయడం వలన చాలా మంది జీవనోపాధిని సృష్టించడం వలన వందలాది వ్యక్తులు మరియు వారి కుటుంబాలకు ప్రయోజనాన్ని అందించడం జరిగింది. ఆంధ్ర ప్రదేశ్, తెలంగాణ, ఒరిస్సా మరియు తమిళనాడు వంటి రాష్ట్రాలలోని మహిళలతో సహా నిరుద్యోగ యువత కోసం పవర్ ఫైనాన్సు కార్పొరేషన్ స్కిల్ డెవలపర్మెంట్ ప్రోగ్రామ్కు నిధులు సమకూర్చడం మరియు డ్రైవింగ్ కు చేయూత ను ఇస్తోంది. ఎన్బిఎఫ్సి విభాగంలో భారతదేశం ప్రభుత్వ రంగ సంస్థగా అగ్రగామిగా ఉన్నందున, పిఎఫ్సి దేశంలోని వివిధ ప్రాంతాలలో యువతకు ఉద్యోగ - ఆధారిత నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలను నిర్వర్తించడానికి కట్టుబడి ఉంది.

---

# ఉన్నత పాఠశాల జూనియర్ కళాశాలగా అప్ గ్రేడ్

## సర్పంచ్ కూండ్రపు వి.కె.వెంకునాయుడు

అచ్యుతాపురం : అచ్యుతాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను జూనియర్ కళాశాలగా అప్ గ్రేడ్ చేయడంపై సర్పంచ్ కూండ్రపు విమల కుమారి వెంకునాయుడు హర్షం వ్యక్తం చేశారు. శుక్రవారం స్థానిక ఉన్నత పాఠశాలలో కళాశాలగా అప్ గ్రేడ్ పై ప్రదానోపాధ్యాయిని విజయ అధ్యక్షతన కమిటి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ అచ్యుతాపురంలో జూనియర్ కళాశాల ఏర్పాటు చేయడంపై ఎమ్మెల్యే యు.వి రమణమూర్తి రాజు కు కృత జ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో ఇంటిగ్రెటెడ్ ఆశ్రమ పాఠశాల పి ఎస్ టి పట్నాయిక్, పంచదార్ల అప్పడు, కూండ్రపు సోము నాయుడు, యల మంచిలి, లాలం కోడూరు ఇస్లాంపేట కళాశాలల ప్రిన్సిపాల్ లు పాల్గొన్నారు.



---

# రాష్ట్రంలో ఆక్వాకల్చర్ ను పెద్దఎత్తున ప్రోత్సహిస్తున్నాం

### - మత్స్య పరిశ్రమల అభివృద్ధి కోసం నేరుగా కృషిచేస్తున్న మత్స్య శాఖ

### - సీ.ఎం.ఎఫ్.ఆర్.ఐ అధికారులతో పైలట్ ప్రాజెక్ట్ గా ఉన్న సీ-కేజ్ లను స్వయంగా పరిశీలించిన మంత్రి సీదిరి అప్పలరాజు





విశాఖ సిటీ : ఆంధ్రప్రదేశ్ లో ఆక్వా కల్చర్ (మత్స్య పరిశ్రమ) ను సీఎం జగన్మోహన్ రెడ్డి పెద్ద ఎత్తున ప్రోత్సహిస్తున్నారని పాడి మరియు మత్స్య శాఖ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు తెలియజేశారు. విశాఖపట్నంలో గల సీ-కేజ్ లను సీఎం ఎఫ్ ఆర్ ఐ అధికారులతో కలిసి నేరుగా పరిశీలించిన మత్సశాఖ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు బోటు ద్వారా సముద్రంలో ప్రయాణం చేసి సీ-కేజ్ లను పరిశీలించి వివరాలు తెలుసుకున్నారు. ఈసందర్భంగా మంత్రి సీదిరి అప్పలరాజు మాట్లాడుతు ఆక్వా కల్చర్ ను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పెద్ద ఎత్తున ప్రోత్సహిస్తుందని,అలాగే సముద్రంలో వేటాడే మత్స్యకారుల కోసం సముద్రతీర ప్రాంతంలో ప్రతి జిల్లాలో కూడా హార్బర్ ను నిర్మించడం జరుగుతుందని మంత్రి తెలియజేశారు. మరి అలాగే ఇప్పటి వరకు రాష్ట్రంలో పైలట్ ప్రాజెక్ట్ గా ఉన్నటువంటి సీ-కేస్ కల్చర్ ని సైతం రాష్ట్రం మొత్తం అందుబాటులోకి తీసుకురావాలనే లక్ష్యంతో పనిచేయాలని ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఈ మధ్యకాలంలో నిర్వహించినటువంటి సమీక్షలలో ఆదేశించిన నేపథ్యంలో ఈరోజు స్వయంగా సీ-కేజ్ లను విశాఖపట్నంలో పరిశీలించడం జరుగుతుందని మంత్రి వివరించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఈ సీ-కేజ్ కల్చర్ ను ప్రోత్సహించడానికి కావలసిన ప్రణాళిక తయారు చేసి ముఖ్యమంత్రివర్యుల దృష్టిలో పెట్టి వీటిని వీలైనంత త్వరగా అందుబాటులోకి తీసుకురావడానికి ప్రయత్నాలు చేస్తున్నామని మత్సశాఖ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు తెలియజేశారు. అలాగే ప్రతి సీ-కేజ్ కు సంబంధించి 40 శాతం సబ్సిడీ పైన మత్సకారులకు ఇవ్వడానికి ఒక పథకం కూడా అందుబాటులో ఉందని, ఈ సీ-కేజ్ కల్చర్ ను విజయవంతం చేసినట్లయితే మత్స్యకారులకు ఇదొక బ్రహ్మాండమైనటువంటి ఆదాయ వనరుగా ఉంటుందని మంత్రి తెలియజేశారు.

అనంతరం సముద్ర తీరంలో గల మత్సకార సోదరులను కలిసి వారి కష్టసుఖాలను తెలుసుకోవడం జరిగింది. మత్స్యకారులకు ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకుంటుందని, తీరప్రాంతంలో ఉన్న ప్రతీ మత్స్యకారున్ని ఆర్థికంగా అభివృద్ధి చేయడమే జగన్మోహన్ రెడ్డి గారి లక్ష్యమని, దానికి అనుసంధానంగానే పని చేయడం జరుగుతుందని మంత్రి తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజుతో పాటు సీ.ఎం.ఎఫ్.ఆర్.ఐ శాస్త్రవేత్తలు డా. శేఖర్,డా.సురేష్ మరియు డా. ఫిజి లు మరియు సీ-కేజ్ మత్సకారులు పాల్గొన్నారు.



---

## గైనకాలజిస్టు, అనస్తీసియన్ పోస్టుల రిక్రూట్మెంట్ కు వెంటనే నోటిఫికేషన్ ఇవ్వండి

### డా ఏ.మల్లిఖార్జున

విశాఖపట్నం : పాడేరు, అరకు ఆసుపత్రులలో ఖాళీగా ఉన్న గైనకాలజిస్టు, అనస్తీసియన్ పోస్టుల రిక్రూట్మెంట్ కు వెంటనే నోటిఫికేషన్ ఇవ్వాల్సిందిగా జిల్లా కలెక్టర్ డా ఏ మల్లిఖార్జున సంభందిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలక్టర్ ఛాంబర్ లో ఐ టీ డీ ఏ పీ వో రోణంకి గోపాలకృష్ణ ,జాయింట్ కలెక్టర్ పీ అరుణ్ బాబు, అడిషనల్ డీ ఎం అండ్ హెచ్ వో లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గిరిజన ప్రాంత మండలాలకు సంబంధించి పేషంట్స్ పాడేరు,అరకు లలో గల ప్రాంతీయ ఆసుపత్రుల కు చికిత్స నిమిత్తం వస్తారని వారికి మెరుగైన చికిత్స అందించాల్సి ఉంటుందన్నారు.ఇకనుండి ఆ యా ఆసుపత్రులలో జనరల్, అప్తమాలజి,ఈ ఎన్ టి, గైనకాలజి లకు సంబందించిన ఆపరేషన్ లను అక్కడే నిర్వహించాల్సి ఉంటుందన్నారు. క్రిటికల్ మేజర్ ఆపరేషన్ లకుమాత్రమే కే జీ హెచ్ కు పంపించాల్సి ఉంటుందన్నారు. ఆపరేషన్ థియేటర్ లో అవసరమైన అక్విప్మెంట్,పరికరాలు కు సంబంధించి వెంటనే ఎస్టిమేషన్ బడ్జెట్, ఇండెంట్ పెట్టాల్సిందిగా ఆదేశించారు. పూర్తి స్థాయి మెడికల్ సిస్టం తో పాడేరు ఆసుపత్రిలో అక్టోబర్ 15 నుండి,అరకు ఆసుపత్రి లో నవంబర్ ఒకటి నుండి సర్జరీ , డెలివరీ కేసులు నిర్వహించడానికి డాక్టర్స్ సిద్ధంగా ఉండాలన్నారు. సర్జరీ చేసిన ప్రతీ కేసును బీలో ఎన్ రోల్ చేయాలన్నారు.ఈ విధంగా చేయడం వల్ల పేషంట్ లకు ఆరోగ్య ఆసరా పథకం వర్తిస్తుందన్నారు. కంప్యూటర్ లో పేర్లను నమోదు చేయడానికినిపుణులైన కంప్యూటర్ ఆపరేటర్లను నియమించి వారికి ప్రత్యేక శిక్షణ ఇవ్వాలన్నారు. అనస్థీషియా డాక్టర్ పోస్ట్ కు సంబంధించి మంచి జీత భత్యాల తో రిక్రూట్ చేయాలన్నారు. డిప్లమో ఇన్ అనస్థీషియా చేసిన వారైనా అర్హులని నోటిఫికేషన్ లో ఇవ్వాలన్నారు. సర్జరీ లకు నూతన డాక్టర్ల నియామకం జరిగే వరకూ తాత్కాలికంగా మైదాన ప్రాంతంలో పని చేస్తున్న డాక్టరు లకు ఇన్సెంటివ్ లు ఇస్తామని , ఓ డీ మీద కొన్ని రోజులు విధులను నిర్వహించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.

ఈ సమావేశం లో కలక్టర్ కార్యాలయం నుండి జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా సూర్య నారాయణ, ఏ ఏం సి ప్రిన్సిపల్ డా పీ వి సుధాకర్, కేజిహెచ్ సూపరింటేండెంట్ డా మైథిలి, డిసీహెచ్ఎస్ డా.లక్ష్మణారావు పాల్గొన్నారు.

---

## జగనన్న పచ్చతోరణంలో భాగంగా మొక్కలు నాటే కార్యక్రమం

గొలుగొండ : గొలుగొండ మండలంలో పలు గ్రామాల్లో శుక్రవారం జగనన్న పచ్చతోరణం కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటారు. పుత్తడిగైరంపేట గ్రామ పంచాయతీ పరిధిలో పుత్తడి గైరంపేట నుంచి పాకలపాడు రోడ్డు వరకు ఇరువైపులా మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పత్తి రమణ, ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.



## చిలకలగెడ్డ పంచాయతీ లో

# డెంగ్యూ, మలేరియా విజృంభణ : దీసరి గంగరాజు





అనంతగిరి : అనంతగిరి మండలం చిలకలగెడ్డ పంచాయతీ పరిధిలోని అనేక గ్రామాల్లో డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్ విషజ్వరాలతో బాధపడుతున్న గిరిజనులకు మెడికల్ కేంపులు వైద్య పరీక్షలు నిర్వహించి వైద్యం అందించాలని సిపిఎం పార్టీ పర్యటన చెయడం జరిగింది. ఈ సందర్భంగా అనంతగిరి సిపిఎం పార్టీ జడ్పీటిసి అభ్యర్థి.దీసరి.గంగరాజు మాట్లాడుతూ చిలకలగెడ్డ పంచాయతీ పరిధిలో వెంకయ పాలేం, చిలకలగెడ్డ, దాసరితోట,జీలుగులపాడు,దబ్బలపాడు,ఒఒరక వొడ్డు గ్రామాల్లో డెంగ్యూ వ్యాధి లక్షణాలతో జ్వరాల బారిన పడి శృంగవరపుకోట, విజయనగరం, విశాట్నం ప్రాంతాల్లో వైద్యం చెయించుకొంటున్నారు.

వెంకయపాలేం గ్రామంలో 1. సోమేల. సన్యాసి(45) 2.గెమ్మేల.చిన్నమ్మి54 3.జి.ఈశ్వరమ్మ19 4.జి.అంకిత 13 5.బద్రసి.సన్యాసమ్మ50 6.సూకురు. మణి 45 7.గుద్దెల.అప్పారావు37 8.గుద్దెల. వేణి12.9 సోమేల. సుద్ధరాణి5.10 సోమేల. సీత23 .11.మదుల.దేవీ25దాసరితోట గ్రామంలో 1.పి.జమ్మనదొర్ర 38 2.పి.పైడ్డిరాజు 35.3.ఎస్. పైడ్డిరాజు 30 4.డి.జమ్మరాజు30.5.డి.భారతీ 21.6.జన్ని.అచ్చయమ్మ50 7.జన్ని. రూపవతీ 10. 8.డేగల.కృష్ణమ్మ50 9.జన్ని. అనీల్ 30 .10.దండసి, శంకర్ 26 , 11 తోకల.దేముడమ్మ 45 దబ్బలపాడు గ్రామంలో డెంగ్యూ లక్షణాలతో మూడు రోజుల క్రితం అడారి.దేముడు (20)మరణించారు. సాధారణంగా రోగులకు ఫల్స్ రెట్ పడిపోవడం.బలహీనంగా ఉండడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు వారికి మెడికల్ కేంపులు పెట్టి వైద్యం అందించాలని కోరుతున్నాము

ఈ కార్యక్రమంలో పర్యటనలో గెమ్మేల.భీమన్న.గెమ్మేల.దేముడు దీసరి. లక్ష్మణరావు, దండేసి.ఎండుదొర్ర పాల్గొన్నారు,

# 35వవార్డులో ఉన్న సచివాలయాలను సందర్శించిన

## వార్డు కార్పొరేటర్ విల్లూరి భాస్కరరావు




విశాఖపట్నం : 35వ వార్డ్ లో మన ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు మన ఉత్తరాంధ్ర అభివృద్ధి సారధి పెద్దలు రాజ్యసభ సభ్యులు వి.విజయసాయి రెడ్డి ఆదేశాల మేరకు గౌరవనీయులైన జివియంసి నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి ఆదేశాల మేరకు అలాగే జివియంసి కమిషనర్ జి సుజన మేడం ఆదేశాల మేరకు శుక్రవారం అంగనవాడీ కేంద్రాన్ని కొత్తగా రూపొందించి, పిల్లలకు అన్ని సౌకర్యాలు కల్పించి, వారిని భవిష్యత్తులో ఉన్నత విద్యావేత్తలు గా తీర్చేందుకు, గ్రంధాలయం, పిల్లలు ఆడుకోవడానికి ప్లే గ్రౌండ్ కల్పించారు. అలాగే శుక్రవారం అన్ని సచివాలయంలో కోవిడ్-19 వాక్సినేషన్ స్పెషల్ డ్రైవ్ 18 సంవత్సరాలు దాటిన ప్రతి ఒక్కరూ వేక్సినేషన్ వేసుకోవాలని, మన సీఎం అందరికి అందుబాటు లో వ్యాక్సిన్ తీసుకువచ్చారు.

కావున ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని వాక్సిన్ వేయించుకోవాలని మన కార్పొరేటర్ విల్లూరి భాస్కర్ రావు చెప్పారు. అలాగే మన 35 వ వార్డులో ఉన్న 204, 207, 208 సచివాలయాన్ని సందర్శించి వాళ్ల రిజిస్టర్‌ని చెక్ చేశారు. అన్ని సచివాలయానికి తాగే వాటర్ ప్రాబ్లం ఉందని చెప్పగానే వెంటనే స్పందించిన కార్పొరేటర్ ప్రతిరోజు కార్పొరేటర్ సొంత నిధులతో ఆరు సచి వాలయానికి వాటర్ క్యాన్లు వేయించారు. అలాగే 207 సచివాలయంలో సిబ్బంది తక్కువగా ఉన్నారని, డ్రింకింగ్ వాటర్ సదుపాయం కల్పించాలని, సచివాలయ సిబ్బంది చెప్పారు. వెంటనే స్పందించిన మన కార్పొరేటర్ విల్లూరి భాస్కర రావు అప్పటికప్పుడు డ్రింకింగ్ వాటర్ క్యాన్ లు రప్పించి సచివాలయం సిబ్బంది కి జివియంసి కాంట్రాక్టర్ వాటర్ సప్లయ్ ఇచ్చేవారకు తమ సొంత ఖర్చులతో వాటర్ అందించడం జరుగుతుందని తెలిపారు. అలాగే కొత్త వాలంటీర్ల సమస్యలను నగర మేయర్ మేడం తో, కమిషనర్ మేడం తో మాట్లాడి కొత్తగా సిబ్బందిని నియమిస్తామని హామీ ఇచ్చారు. మన 35వ వార్డ్ కార్పొరేటర్ కి సచివాలయం సిబ్బందిలు అందరూ ధన్యవాదాలు తెలిపారు.

# యువతకు ప్రాధాన్యత ఇచ్చేది వైయస్సార్‌సీపీ

## మున్సిపల్ కో ఆప్షన్ సభ్యులు లగుడు స్వామి వెల్లడి





కో ఆప్షన్ సభ్యుడు గా స్వామి ఎన్నిక పత్రం తీసుకుంటున్న దృశ్యం - విధేయతతో తల్లి ఆశీర్వాదం తీసుకుంటున్న కో-ఆప్షన్ సభ్యులు లగుడు స్వామి

విశాఖపట్నం జిల్లా (నర్సీపట్నం) : యువతకు ఎంతో ప్రాధాన్యత ఇచ్చే పార్టీగా వైఎస్సార్సీపీని ప్రజలు గుర్తించాలని, నూతనంగా ఎన్నికైన నర్సీపట్నం మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు లగుడు స్వామి తెలిపారు. శుక్రవారం నర్సీపట్నం మున్సిపాలిటీ లో కో ఆప్షన్ సభ్యులుగా ఆయన ఎన్నిక కాబడి పదవిని స్వీకరించారు. ఏడవ వార్డు లోని కొత్త వీధికి చెందిన స్వామి కి స్థానిక ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ , చైర్ పర్సన్ ఆదిలక్ష్మి వైస్ చైర్మన్ గొలుసు నరసింహమూర్తి, తమరాన అప్పల నాయుడు (టేన్) తనకు ఎన్నిక పత్రాన్ని అందజేశారు అని తెలిపారు. తనకు సహకరించిన కౌన్సిలర్లకు నాయకులకు అందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను అన్నారు. సామాన్య కార్యకర్తకు కూడా నిబద్ధతతో పని చేస్తే అందలంపై కూర్చోబెట్టే ఏకైక పార్టీ వైఎస్సార్ సీపీ యేనని అన్నారు. యువతను ప్రోత్సహించే విధంగా అటు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఇటు నర్సీపట్నం ఎమ్మెల్యే ఉమా శంకర్ గణేష్ తదితరులు కృషి చేస్తున్నారని తెలిపారు. భవిష్యత్తులో పార్టీకి మున్సిపాలిటీకి మంచి పేరు వచ్చే విధంగా పని చేస్తానని ఆయన అన్నారు.

# ఏఐటీయూసీ లో 20 మంది అంగన్వాడీల చేరిక

## వియ్యం పేట ఐసీడీఎస్ ప్రాజెక్టు అధ్యక్షురాలిగా కె వెంకటలక్ష్మి




విజయనగరం జిల్లా (కొత్తవలస) : అంగన్వాడీ కార్యకర్తల సంక్షేమం కోసం పాటు పడుతున్న అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ (ఏఐటీయూసీ) సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కోరాడ అనురాధ ఆధ్వర్యంలో వియ్యం పేట ఐసిడిఎస్ ప్రాజెక్ట్ లో పని చేస్తున్న అంగన్వాడీ కార్యకర్తలు పలు సెంటర్ల నుండి ఏఐటీయూసీ చేరినట్లు వెల్లడించారు. శుక్రవారం స్థానిక వాగ్దేవి కాలేజీలో జరిగిన ముఖ్యకార్యకర్తల నాయకుల సమావేశంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. సంఘం గౌరవ అధ్యక్షులు డేగల అప్పలరాజు, అధ్యక్షులుగా కె వెంకటలక్ష్మి, ప్రధాన కార్యదర్శిగా ఎస్ నాగమణి, కోశాధికారిగా వై గంగేశ్వరి, ఉపాధ్యక్షురాలిగా యల్ శారద లను ఎనుకున్నట్లు రాష్ట్ర ఉపాధ్యక్షులు కోరాడ అనురాధ ప్రకటించారు. ఈ సందర్భంగా వారు విలేకరులతో మాట్లాడుతూ నియమ నిబద్ధత కు మారుపేరు గా ఉన్న ఏఐటీయూసీ కి అనుబంధ సంఘం గా ఉన్న అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ లో జాయిన్ అవ్వడం అంగన్వాడీల భవిష్యత్తుకు పునాది వేసినట్లు అని అన్నారు.ఇతర యూనియన్ సోదరీమణులు తమ కార్యకర్తలపై వేధింపులు మానుకోవాలని హితవు పలికారు. అంగన్వాడి కార్యకర్తల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేయాలని తీర్మానం చేశారు. త్వరలో స్థానికంగా ఉన్న సమస్యలతో ఉన్నతాధికారులను కలుస్తామని తెలిపారు.ఇటీవల రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమ శాఖ డైరెక్టర్ తో జరిగిన జాయింట్ సమావేశం అంశాలను అంగన్వాడీలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో లో సంఘం విశాఖపట్నం జిల్లా అధ్యక్షులు ఎం ఏ రాజు, ప్రధాన కార్యదర్శి ఆర్ అనిత, పలువురు అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## విధుల్లో నిలిపివేసిన వ్యక్తిని

## తిరిగి విధుల్లోకి తీసుకున్నందుకు అభినందనలు



పరవాడ : గత ఇరవై సంవత్సరాలుగా ఎన్టిపిసిలో పనిచేస్తున్న వ్యక్తిని తిరిగి మరల విధుల్లోకి తీసుకున్నందుకు గానూ నాయకులుకు పరవాడ గ్రామ టీడీపీ అద్యక్షుడు పైల సన్యాశి నాయుడు అభినందనలు తెలిపారు. ఆర్ శ్రీనివాసరావు ఇతను గత 20 సంవత్సరాలుగా ఎన్టీపీసీలో పనిచేస్తున్నారు అన్నారు. ఇతనికి ఆరోగ్యం బాగోలేదని గత మూడు నెలల నుంచి డ్యూటీ నుంచి నిలిపి వేయడం జరిగింది అన్నారు.దీనిపై టిఎన్ టియుసి అధ్యక్షులు మాసవరపు అప్పల నాయుడు,తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి బండారు అప్పలనాయుడు, పరవాడ మండల తెలుగుదేశం పార్టీ నాయకులు అందరూ కలిసి డిల్లీలో ఎన్ టి పి సి సి ఎం డి కి వినతి పత్రం ఇవ్వడం వలన ఎన్టిపిసి నుంచి తొలగించిన అందరిని మళ్ళీ విధుల్లోకి తీసు కోవడం జరిగింది అనిపరవాడ గ్రామ టిడిపి అధ్యక్షులు పైల సన్యాశినాయుడు తెలిపారు. దీనిపై శుక్రవారము మాసవరపు అప్పల నాయుడును మర్యాద పూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

## మంచినీటికి కటకటలాడుతున్న

## అనంతగిరి గ్రామ ప్రజలు : సర్పంచ్ సోమెల రూతు



అనంతగిరి : మండల కేంద్రం అనంతగిరి పంచాయతీలో ఎప్పటికప్పుడు మంచి నీటి సమస్య తీవ్రంగా ఉంటుందని పరిష్కారం చూపాలని సిపిఎం పార్టీ ఆద్వర్యంలో బొడ్డచెట్టు కోలనీ అరుకు మెయిన్ రోడ్డు లో రాస్తారోకో చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఉద్దేశించి అనంతగిరి సర్పంచ్ సోమేల. రూతు అనంతగిరి మాజీ ఎంపిటీసీ దీసరి.గంగరాజు మాట్లాడుతూ అనంతగిరి పంచాయతీ లో 8 వీదులు బొడ్డచెట్టు కోలనీ, అనంతగిరి పెద్దూరు ,వైఎస్సార్ వీధి, మండల ఆఫీస్ వీధి అనంతగిరి సెంటర్ ,జొడిపడవీధి, ముండి జాముగుడ (గ్రామాలు). ఎగువశోభ పంచాయతీలో మర్దగుడ ,హెక్టగుడ1,హెక్టగుడ2 కొత్తవలస గ్రామాలకు సంబంధించి 2012సంవత్సరంలో ప్రపంచ బ్యాంకు (2కోట్లు50లక్షల)నిధులతో గ్రావేటీ పైపు లైన్ నిర్మాణం చెప్పట్టారు. కాంట్రాక్టరు నాసిరకం పనులు చెయడం వలన అనంతగిరి మండల కేంద్రంలో నిత్యం మంచి నీటి సమస్య ఉంటుంది. సంబంధిత కాంట్రాక్టర్లు అప్పటి జే.ఇ.డి.ఇ లపై చర్యలు తీసుకోవాలని పైపులు ఎక్కడా పడితే అక్కడ పగిలి పోయి నీరు సరఫరా లేక తీవ్ర ఇబ్బందులకు గురిఅవుతున్నాము ప్రస్తుతం ఉన్న జే ఇ.డిఇ గార్లకు ఎన్నిసార్లు విన్నవించినా నీటి సమస్య పట్టదు మెంటినేన్సు నిధులతో అయినా యుద్ధ ప్రాతిపదికన పనులు చేపట్టాలని ప్రజాలు కోరుతున్న అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు.

అధికారులు మండల కేంద్రంలో ఉండి విధులు నిర్వహిస్తే బాదలు తెలిసి ఉండేవి నూటికి నాటికి ఇతర ప్రాంతాల నుండి వస్తూ,పోతూ ఉంటే సమస్యలు పట్టావు.ల్ల నిర్లక్ష్యం చేస్తున్న అధికారులపై ఈ మంచి నీటి సమస్య పై జిల్లా కలెక్టర్ గారికి ఐటిడిఎ ప్రోజెక్టు అధికారులకు ఫిర్యాదు చేస్తామని డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అనంతగిరి బొడ్డచెటు కోలనీ మహిళలు జన్ని.సుబ్బారావు(వార్డు మెంబర్) సిపిఎం. నాయుడు సోమేల.నాగులు మహిళ సంఘం నాయకులు బి.కాసులమ్మ, గ్రామ స్తులు దీసరి. లక్ష్మణరావు.బి.రమేష్. కె. ఈశ్వరరావు, జన్ని. దేవీ.దీసరి. శ్రావణి.వంతల. సుమిత్ర. వి.శాంతి. రాధ.మహిళలు పాల్గొన్నారు.

## వనదుర్గ ఆలయంలో ఘనంగా చండీ హెూమం



అన్నవరం : తూర్పుగోదావరి జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం రత్నగిరి కొండపై కొలువైయున్న వనదుర్గమ్మ అమ్మవారి ఆలయంలో శుక్ర వారం చండీ హెూమము ఘనంగా నిర్వహిం చారు. ఉదయం 9 గం.లకు పండి తులు విఘ్నేశ్వర పూజ, పుణ్యహ వచనం,అమ్మవారికి మూల,మంత్ర జపములు, సప్తపతి పారాయణములు నిర్వహించారు.11 గం.లకు పూర్ణహుతి గావించారు.పూజా కార్యక్రమాలను చల్లపల్లి.ప్రసాద్ శర్మ, చిట్టెం.నగేష్, కూచిభట్ల. ప్రసాద్ మరియు వేదపండితులు, అర్చకులు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మెన్ ఐ.వి.రోహిత్, ఏసి రమేష్ బాబు, ఏఈవో ప్రసాద్ మరియు దేవస్థానం అధికారులు, సిబ్బంది, భక్తులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు. వేద పండితుల వేద ఆశీర్వా దములు అనంతరం భక్తులకు తీర్థ ప్రసాద ములు అందజేశారు.

## సత్యదేవుడ్ని దర్శించుకున్న

## జిల్లా కలెక్టర్ చేవూరి హరికిరణ్ దంపతులు



అన్నవరం : తూర్పుగోదావరి జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవేంకట సత్యనారాయణ స్వామివార్ని శుక్రవారం సాయంత్రం 4 గంటలకు తూర్పు గోదావరి జిల్లా కలెక్టర్ చేవూరి.హరికిరణ్ దంపతులు శ్రీ స్వామివార్ని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆయనకు ఆలయ కార్య నిర్వహణాధికారి వి.త్రినాధరావు, చైర్మెన్ ఐ.వి. రోహిత్, ఏఈవో ఎం.కె.టి.యన్.వి. ప్రసాద్, పిఆర్వో కొండలరావు ఆలయ మర్యాదలతో ఘన స్వాగతం పలికారు.దర్శనం అనంతరం వేద పండితులు వేద ఆశీర్వా దములు అందజేయగా చైర్మన్ ఐ.వి.రోహిత్,ఈవో త్రినాధరావు స్వామివారి ప్రసాదము అందజేశారు.ఈ కార్య క్రమంలో ఆలయ సూపరింటెండెంట్ సుబ్రహ్మణ్యం, స్థానిక గ్రామ సర్పచ్ శెట్టిబత్తుల కుమార్ రాజా, స్థానిక ఎస్సై రవికుమార్,ఆరై భాస్కర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# శాస్త్రాల మధ్య అడ్డుగోడలు తొలగించాలి

## - ఉన్నత విద్య మండలి చైర్మన్ హేమచంద్రా రెడ్డి




ఆంధ్రా యూనివర్శిటీ : భిన్న శాస్త్రాల మధ్య అడ్డుగోడలను తొలగించాల్సిన అవసరం ఉందని ఉన్నత విద్య మండలి చైర్మన్ కె.హేమచంద్రా రెడ్డి అన్నారు. శుక్రవారం ఉదయం ఏయూ నిర్వహించిన 'ఎన్ఇపి 2020 మల్టీడిసిప్లీనరీ అండ్ హెూలిస్టిక్ ఎడ్యుకేషన్' సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన వర్చువల్ విధానంలో సదస్సునుద్దేశించి మాట్లాడుతూ విద్యార్థి ఆసక్తులను అనుగుణంగా ప్రోత్సహించడం అవసరమన్నారు. విద్యార్థి సామర్థ్యాలను పరిమితం చేయరాదన్నారు. విద్యార్థి అభిరుచిని గుర్తించి ప్రోత్సహించాలని సూచించారు. భారతీయ ప్రాచీన విధానం జ్ఞానాన్ని అందించే గురువును అన్వేషించే అవకాశం కల్పించిందన్నారు. రాష్ట్ర యువత, వారి విద్యపై ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్ మోహన రెడ్డికి ఒక ప్రత్యేక ఆసక్తి ఉందన్నారు. మూడున్నర దశాబ్దాల తరువాత విద్యా రంగంలో సంస్కరణలు తీసుకువస్తూ ఎన్ఇపి 2020 వచ్చిందన్నారు. మల్టీ డిసిప్లీనరీ విశ్వవిద్యాలయంగా నిలుస్తున్న ఏయూ దేశానికే గర్వకారణమన్నారు. ఉన్నత విద్యా మండలి ఉపాధ్యక్షులు ఆచార్య కె.రామ మోహన రావు మాట్లాడుతూ ప్రాచీన భారత దేశంలో నలంద, తక్షశిల విశ్వవిద్యాలయాలు పదుల సంఖ్యలో శాస్త్రాలను బోధించేవన్నారు. రవాణా సదుపాయాలు లేని రోజుల్లో సైతం విదేశాల నుంచి భారత్‌కు విద్యార్థులు వచ్చిన ఘనమైన చరిత మన సొంతమన్నారు. విశ్వగురువుగా భారత్ నాడు నిలచిందన్నారు. నేడు విద్యా సంస్థలు తమ పరిధిని విస్తృతం చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. విద్యార్థుల్లో జీవన నైపుణ్యాలను పెంపొందించడంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని కోరారు. ఐఐటి దిల్లీ సంచాలకులు ఆచార్య వి.రామగోపాల్ రావు మాట్లాడుతూ పరిశోధనల్లో భారత్ 3వ స్థానంలో నిలుస్తోందన్నారు. సైంటిఫిక్ పబ్లికేషన్స్‌లో 5.3 శాతం భాగం భారత్ కలిగి ఉందన్నారు. ప్రపంచ వార్షిక సగటు కేవలం 4 శాతం కాగా, భారత్ సగటు 11 శాతం కలిగి ఉండటం వృద్ధికి చిహ్నంగా చెప్పవచ్చునన్నారు. నానో టెక్నాలజీ రంగంలో భారత్ 3వ స్థానంలో నిలచిందన్నారు. జ్ఞానాన్ని సంపదగా మార్పు చేయాల్సిన అవసరం ఉందన్నారు. దేశ అవసరాలకు అనుగుణంగా పరిశోధనలు జరపాల్సిన అవసరం ఉదం న్నారు. అటానమస్ విద్యా సంస్థలు రావాలని, విద్యా సంస్థల బోర్డ్‌లో అధికశాతం మంది పూర్వవిద్యార్థులు సభ్యులుగా ఉండాలన్నారు. తద్వారా ఆయా విద్యాసంస్థల ప్రగతి వేగవంతం అవుతుందని పలు విదేశీ విద్యాసంస్థలను ఉదహరిస్తూ వివరించారు. ప్రస్తుతం దేశంలో ఉన్నత విద్యలో గ్రాస్ ఎన్‌రోల్‌మెంట్ రేషియో 26.3 శాతంగా ఉందని, 2035 నాటికి దీనికి 50 శాతానికి పెంచే దిశగా పనిచేస్తున్నామన్నారు. ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి మాట్లాడుతూ విద్యతోపాటు విలువలను నేర్పడం ఎంతో అవసరమన్నారు. విశ్వవిద్యాలయాల మధ్య అనుసంధానం ఎంతో అవసరమన్నారు. స్టార్టప్ కల్చర్‌ను అభివీద్ధి చేయడం అవసరమన్నారు. ఏయూలో ట్రాన్స్ డిసిప్లీనరీ హబ్‌ను ఇప్పటికే నెలకొల్పడం జరిగిందని వివరించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రాష్ట్రంలో విద్యా రంగ అభివృద్ధికి చిత్తశుద్ధితో పనిచేస్తున్నారన్నారు. ఆయన గతంలో నైపుణ్యాలను జోడిస్తూ సూచించిన నాలుగు సంవత్సరాల డిగ్రీ నేడు ఎన్ఇపిలో సూచించడం జరిగిందన్నారు. నూతన ఆలోచనలో విద్యా రంగాన్ని ముఖ్యమంత్రి అభివృద్ధి చేస్తున్నారన్నారు. ఏయూ వ్యవస్థాపకులు సర్ సి.ఆర్ రెడ్డి, సర్వేపల్లి రాధాకృష్ణన్‌లు దార్శినికంగా పనిచేస్తూ మల్టీ డిసిప్లీనరీ విశ్వవిద్యాలయంగా ఏయూను మలిచారన్నారు. కార్యక్రమంలో ఏయూ రెక్టార్ ఆచార్య కె.సమత, రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణమోహన్, యూనివర్సిటీ ఆఫ్ హైదరా బాద్ ఆచార్యులు బి.రాజశేఖర్, ఏయూ కంప్యూటర్ సెంటర్ సంచాలకులు, రమా సుధ, డి.లలిత భాస్కరి తదితరులు పాల్గొని ప్రసంగించారు.

## నాణ్యత,విలువలతో కూడిన వ్యాపారం చేయాలి

**- శ్రీ వెన్నెల ప్యాకేజింగ్ ఇండస్ట్రీ ప్రారంభోత్సవంలో చొక్కాకుల లక్ష్మీ వెంకటరావు**



సబ్బవరం : నాణ్యత విలువలతో కూడిన వ్యాపారం చేసిన నాడే కష్టమర్లకు సంస్థ పై నమ్మకం కలుగుతుందని విశాఖపట్నం - కాకినాడ పెట్రొలియం, కెమికల్ & పెట్రోకెమికల్ ఇన్వెస్టుమెంట్ రీజియన్ చైర్ పర్సన్ చొక్కాకుల లక్ష్మి వెంకటరావు పేర్కొన్నారు. శుక్రవారం విశాఖ రూరల్ జిల్లా, సబ్బవరం మండలం, అంతకాపల్లి పంచాయతీ టెక్కలపాలెం గ్రామంలో వెన్నల ఉదయభాస్కర్ (ఎం.డి) ఆధ్వర్యంలో శ్రీ వెన్నల ప్యాకేజింగ్ ఇండస్ట్రీ ప్రారంభోత్సవ కార్య క్రమానికి ముఖ్య అథితిగా విశాఖపట్నం - కాకినాడ పెట్రొలియం, కెమికల్ & పెట్రోకెమికల్ ఇన్వెస్టుమెంట్ రీజియన్ చైర్ పర్సన్ చొక్కాకుల లక్ష్మి వెంకటరావు విచ్చేసి ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా చొక్కాకుల లక్ష్మి వెంకటరావు మాట్లడుతూ నాణ్య మైన ప్రోడక్ట్ ను కష్టమర్లకు అనుకున్న టైం కి అందివ్వకలిగితే అదే సంస్థ అభివృద్ధికి దోహదపడుతుంది తెలిపారు. ఈ కార్య క్రమం లో అంతకాపల్లి సర్పంచ్ సబ్బవరపు నారాయణ మూర్తి, వైస్ ప్రెసిడెంట్ గొర్లె అప్పారావు, మాజీ సర్పంచ్ చొక్కాకుల గోవింద, సబ్బవరపు దేముడుబాబు, పైల రమణ, దొగ్గ చిన్నయ్య, పి. శ్రీనివాస్, వెన్నల సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



*విశాఖపట్నం జిల్లా ఆనందపురం వేములవలస జంక్షన్లో నూతనంగా ప్రారంభించబోతున్న రాయల్ ఎలక్ట్రికల్ వెహికల్స్ షోరూం ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరు కావలసిందిగా రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి ముత్తంశెట్టి శ్రీనివాసరావు కు ఆహ్వాన పత్రికను గ్రేటర్ విశాఖ డిప్యూటీ మేయర్ జియ్యాని శ్రీధర్ ఆధ్వర్యంలో అందజేస్తున్న గ్రేటర్ విశాఖ 50 వ వార్డు కు చెందిన పూజారి సీత రామాంజనేయులు(సీత) 1స్టార్ ఐబా సర్టిఫైడ్ ఇంటర్నేషనల్ బాక్సింగ్ కోచ్ అండ్ వర్కింగ్ విత్ కరెంట్ ఇండియన్ విమెన్ టీమ్ కోచ్, పూజారి అమర్నాధ్(అంబూ) 1స్టార్ ఐబా సర్టిఫైడ్ ఇంటర్నేషనల్ బాక్సింగ్ కోచ్*



*గుడ్ మార్నింగ్ గంకల కార్యక్రమంలో భాగంగా గ్రేటర్ విశాఖ 48 వ వార్డు కార్పొరేటర్ గంకల కవిత అప్పారావు శ్రీనివాస్ నగర్ గ్రామములో గల చేతి పంపు (బోరింగ్) పాడైందని దానిని మరమ్మతు చేయవలసింది గా కోరగ వెంటనే మరమ్మతు చేయడం జరిగింది. .సమస్యకు వెంటనే స్పందించి పరిష్కరించి నందుకు స్థానికులు ధన్యవాదాలు తెలియజేసారు.*

# అప్పన్న ఆలయంలో వైభవంగా శ్రావణ వరలక్ష్మీ వ్రతాలు

## ప్రత్యేక ఆకర్షణగా పలు సాంస్కృతిక కార్యక్రమాలు





సింహాచలం : శ్రీ వరాహలక్ష్మీనరసింహస్వామి ఆలయంలో గల శ్రీ సింహావల్లి తాయారు అమ్మవారి ఆలయంలో శ్రావణ మాసం తొలి శుక్రవారం సందర్భంగా భక్తులు లక్ష కుంకుమార్చనలో పాల్గొని అమ్మవారి ఆశీర్వాదం స్వీకరించారు ఈ సందర్భంగా అమ్మవారి ఆలయాన్ని అమ్మవారిని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు ఈ సందర్భంగా సింహగిరి పై పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు నృత్య సేవలో భాగంగా గాలిగొపురం పక్కన గల సాంస్కృతిక కాలం వేదికపై ఉదయం 10 గంటల నుండీ శ్రీ నిర్మల నృత్య నికేతన్ విద్యార్థుల కూచిపూడి నృత్య ప్రదర్శన జరిగింది అష్టలక్ష్మి వైభవం, ప్రహ్లాద పట్టాభిషేక శబ్దం మొదలైన నృత్యంశాలు సాయిపూజిత శర్వాణి దేవి, తనుశ్రీ, గాయత్రీ, వీక్షిత శ్రీలేఖ ప్రజ్ఞ రేణుక, సాహితి, మొదలైన వారు నృత్య ప్రదర్శన ఇచ్చారు ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు కళా కారులకు స్వామి వారి చిత్రపటాలుప్రసాదాలతో సత్కరించారు. అనంతరం సాయంత్రం అమ్మవారిని శ్రావణ మాస తిరువీధి కార్యక్రమం నిర్వహించారు.





## వ్యవసాయ సలహా మండలి సమావేశం



గొలుగొండ : గొలుగొండ మండలం గొలుగొండలో వ్యవసాయ సలహా మండలి సమావేశం శుక్రవారం జరిగింది. ఈ సమావేశంలో వ్యవసాయాధికారి మధుసూధనరావు మాట్లాడుతూ విత్తనాలను ఆర్‌బికేల ద్వారా సరఫరా చేసి రైతులకు సమృద్ధిగా సరఫరా చేయాలన్నారు. రైతులందరూ ఈ క్రాస్ ద్వారా పంట నమోదు చేయాలని, దాని ద్వారా పంట నష్టం, విత్తనాల రాయితీ, రైతు భరోసా, రైతులకు లబ్ధిపొందుతారన్నారు. మండల ఉద్యానవ శాఖాధికారి బి.సుదర్శన్ రైతులకు ఉద్యానశాఖ నుండి వచ్చే పథకాలను వివరించారు. పశువైద్యాధికారి ఎల్.రమేష్ పశు సంవర్థకశాఖ విభాగంలో జరిగే పథకాలను కుప్తంగా వివరించారు. మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ లెక్కల సత్యనారాయణ మాట్లాడుతూ మండలంలో వ్యవసాయ అనుబంధ శాఖల నుండి రైతులకు మేము కలుగుతూ సబ్సిడి అందిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల సలహా మండలి గ్రూపు సభ్యులు పాల్గొన్నారు.

## పాము కాటుకి ఒకరు మృతి

పరవాడ : పాముకాటుకి ఒకరు బలయిన సంఘటన సింతటిక్ ఫార్మా కంపెనీ సమీపంలో చోటుచేసుకుంది. దీనికి సంబందించి పరవాడ రైటర్ శ్రీనివాసరావు అందించిన వివరాల ప్రకారం అగనంపూడి దరి కేయస్ ఎన్ రెడ్డి నగర్ కు చెందిన అల్లం కళ్యాణ్ (63) సింతటిక్ ఫార్మాలో మట్టిపని చేస్తూ జీవనం సాగిస్తున్నాడు.రోజులాగే కంపెనీకి మట్టిపని నిమిత్తం విధులకు హాజరైనాడు.ఈయన వెంటతెచ్చుకున్న బీడీలను కంపెనీ గోడ పక్కన ఉన్న పొదలలో దాచుకోవడానికి వెళ్లిన క్రమంలో పాము కాటువేసింది.హుటా హుటిన అదే ఆటో లో అగనంపూడి హాస్పటల్ కి తీసకువెల్లగా వాళ్లు విశాఖ కేజీహెచ్ కు తరలించమని చెప్పారు. డాక్టర్లు పరిశీలించి చనిపోయారని చెప్పారు.ఈ ఘటనపై పరవాడ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## అప్పన్న.సన్నిధిలో ప్రసాదం స్కీమ్ సభ్యుల బృందం



సింహాచలం: శ్రీ వరాహలక్ష్మి నరసింహ స్వామి వారి ఆలయాన్ని ప్రసాదం స్కీమ్ సభ్యుల బృందం శుక్రవారం దర్శించారు సింహగిరి కి చేరుకున్న వీరి బృందానికి ఆలయ ఈ ఓ సూర్య కళ స్వాగతం పలుకగా దర్శనం అనంతరం వేధ ఆశీర్వచనం తీర్థ ప్రసాదాలు అందజేశారు ఈ బృంద సభ్యులు ఆలయంలో జరుగుతున్న వివిధ అభివృద్ధి పనులపై అధికారులతో చర్చించి చేపట్ట వలసిన వివిధ అభివృద్ధి కార్యకరమాలపై పలు సలహాలు సూచనలు సేకరించారు ఈ బృంద సభ్యులు నివేదికను 10 రోజుల్లో సమర్పించనున్నట్టు తెలియజేశారు

## సర్పంచ్ ల శిక్షణకు అచ్యుతాపురం మండల సర్పంచ్



అచ్యుతాపురం : అనకాపల్లిలో జరగుతున్న సర్పంచ్ ల శిక్షణా తరగతులలో అచ్యుతాపురం మండలంలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్‌లు శుక్రవారం శిక్షణ తీసుకుంటున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శిక్షణ వలన గ్రామ పంచాయితీ పరిపాలన పై పూర్తి అవగాహన కలుగుతుందన్నారు. ఈ శిక్షణలో చీమలాపల్లి సర్పంచ్ సియాద్రి బుజ్జి, మడుతూరు సర్పంచ్ మోటూరు సంజీవ్ తదితరులు ఉన్నారు.

# మూడు రాష్ట్రాలలో ఉన్నత విద్యా 'గీతం'

## నేడు గీతం 'వర్సిటీ' 41వ వ్యవస్థాపక దినోత్సవం

సాగర్‌నగర్ : వృత్తి విద్యలలో పారిశ్రామిక అవసరాలను గుర్తిస్తూ యువతకు ఉపాధి అవకాశాలను పెంచే విధంగా 1980 సంవత్సరంలో ఏర్పాటైన గాంధీ ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ మేనేజ్ మెంట్ (గీతం) విద్యా సంస్థ నేడు దేశంలోనే అత్యున్నత ఉన్నత విద్యా పీఠంగా ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాలలో వేలాది మంది విద్యార్థుల జీవితాలలో విద్యా జ్యోతులను వెలిగిస్తోంది. ప్రపంచ శ్రేణి మౌళిక సదుపాయాలు, పిహెచ్‌డి అర్హతగల అధ్యాపక బృందం, విదేశీ విశ్వవిద్యాలయా లతో సంబంధాలు, ప్రముఖ పరిశోధనా సంస్థలతో కలసి ఉమ్మడి అధ్యయనాలు ఇలా ఒకటేమిటి ప్రతి కోణంలోనూ విశేషాలను ప్రోది చేసుకుంటూ జాతీయ స్థాయిలో విద్యార్థులను ఆకర్షిస్తూ తన ప్రత్యేకతను నిలుపుతూ విశాఖ కీర్తిని ఇనుమడింప చేస్తోంది.ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాలలో సమున్నత ప్రాంగణాలు కలిగిన గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం కీర్తి పతాకం నేడు ఆంధ్రుల విజయ చిహ్నంగా అంతర్జాతీయ స్థాయిలో రెపరెపలాడుతోంది.

గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం అందించే ఇంజనీరింగ్, ఫార్మశీ, ఆర్కిటెక్చర్, సైన్స్, లా, మెడిసిన్, నర్సింగ్, అంతర్జాతీయ వాణిజ్యం లతో పాటు మేనేజ్‌మెంట్ నిపుణతను పెంచే విధంగా 245 కు పైగా గ్రాడ్యుయేట్, పోస్టు గ్రాడ్యుయేట్ కోర్సులను గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం నిర్వహిస్తోంది. దాదాపు 23 వేల మంది విద్యార్థులు, 12 వందల మంది పరిశోధక విద్యార్థులు, గీతం విశ్వవిద్యాలయంలో నేడు ఉన్నత విద్యాభ్యాసం చేస్తున్నారు. గీతం దూర విద్యాకేంద్రం ద్వారా 85 వేల మంది విద్యార్థులు వివిద కోర్సులు అభ్యసిస్తున్నారు. మొత్తం 1530 మంది అద్యాపకులు గల గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం బోధనతో పాటు పరిశోధనలను ప్రోత్సహించే విధంగా 150 కి పైగా భారీ పరిశోధనా ప్రాజెక్టులను నిర్వహిస్తోంది. ఆగస్టు 14వ తేదీతో 41 సంవత్సరాలు పూర్తి చేసుకుంటున్న గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం మానవ వనరుల అభివృద్ధి మంత్రిత్వ శాఖ (ఎమ్‌హెచ్‌ఆర్‌డి) చే దేశంలోని అగ్రశ్రేణి డీమ్డ్ విశ్వవిద్యాలయంగా కీర్తి ప్రతిష్టలను అందుకుంది.ఉన్నతవిద్యా రంగంలో అత్యున్నత ప్రమాణాలు పాటిస్తున్నందుకు గాను యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (యుజిసి) గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయాన్ని గత ఏడాది కేటగిరి '1' విద్యా సంస్థగా గుర్తిస్తూ 'అటానమీ' (స్వయం ప్రతిపత్తి) హోదాను కల్పించడం విశేషం. జాతీయ స్థాయి విద్యా ప్రమాణాల అంచనా సంస్థ యుజిసికి అనుబంధంగా గల నేషనల్ అసెస్‌మెంట్ అండ్ అక్రిడేషన్ కౌన్సిల్ (నాక్) చే 'ఎ+' గ్రేడ్ విశ్వవిద్యాలయంగా, కేంద్ర ప్రభుత్వంచే ఇండస్ట్రియల్ రీసెర్చ్ సెంటర్‌గా గుర్తింపు పొందింది. గీతం వైద్య కళాశాల రాష్ట్రంలోనే తొలి డీమ్డ్ విశ్వవిద్యాలయ వైద్య కళాశాలగా పేరు పొందింది. దేశంలోని దాదాపు అన్ని రాష్ట్రాల విద్యార్థులకు గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం ప్రధాన కేంద్రంగా నిలుస్తోంది.

కరోనా సంక్షోభ సమయంలో ధీటుగా స్పందన :కరోనా సంక్షోభ సమయంలో ప్రతికూల పరిస్థితులను సమర్థంగా ఎదుర్కొంటూ ఆన్‌లైన్ విద్యా భోదనతో పాటు అవసరమైనప్పుడు తరగతి గది శిక్షణ అందిస్తూ మిశ్రమ భోధన విధానాన్ని గీతం రూపొందించింది. విద్యార్థులు ఇంటి వద్ద ఉంటూ గీతంలోని ప్రయోగశాలలు, గ్రంధాలయం లోని విలువైన పుస్తకాలను అభ్యసించేందుకు వీలుగా టెక్నాలజీని రూపొందించింది. అన్‌లైన్ తరగతులు బోధించడానికి అధ్యాపకులకు ప్రత్యేక శిక్షణ ఇచ్చింది. వీటి ఫలితంగా ఈ ఏడాది రికార్డు స్థాయిలో 3500 మంది విద్యార్థులకు ఉద్యోగఅవకాశాలు లభించడం విశేషం.

### ఎయిమ్స్ డైరక్టర్‌కు నేడు "గీతం ఫౌండేషన్ అవార్డు"

గీతం 41వ వ్యవస్థాపక దినోత్సవాలలో భాగంగా ఏటా ప్రకటించే ప్రతిష్ఠాత్మక "గీతం ఫౌండేషన్ అవార్డు"కు ఆల్‌ఇండియా ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (ఎయిమ్స్) డైరక్టర్ డాక్టర్ రణదీప్ గులేరియా ను ఎంపిక చేసినట్లు వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కె.శివరామకృష్ణ తెలిపారు. గీతం విద్యా సంస్థల వ్యవస్థాపకులు స్వర్గీయ డాక్టర్ ఎమ్.వి.వి.ఎస్.మూర్తి ఏర్పాటు చేసిన "గీతం ఫౌండేషన్ "ద్వారా విద్యా, వైద్య, ఆర్థిక, విజ్ఞాన శాస్త్ర రంగాలతో పాటు కళలు, సాహిత్య రంగాలలో లబ్ధిప్రతిష్ఠులైన వారిని గుర్తించి ఏటా గీతం వ్యవస్థాపక దినోత్సవం రోజున ఈ 'గీతం ఫౌండేషన్ అవార్డు అందిస్తున్నారు. అవార్డు గ్రహీతకు ప్రశంసా పత్రంతో పాటు రూ. 10 లక్షల రూపాయల నగదు మొత్తాన్ని వ్యవస్థాపక దినోత్సవం రోజున అందజేస్తారు. ఎయిమ్స్‌లో గత 30 సంవత్సరాలుగా వివిధ స్థాయిలో పనిచేసి ప్రస్తుతం డైరక్టర్‌గా వ్యవహరిస్తున్న డాక్టర్ రణదీప్ గులేరియా పల్మనాలజిస్ట్ గా శ్వాసకోశ సంబంధ వైద్య విధానంలో పేరుగాంచారని, ఆయన రచించిన 400 పైగా పరిశోధనా పత్రాలు ఆయన సమర్థతకు నిదర్శనం అన్నారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ సలహాదారునిగా వ్యవహరించడంతో పాటు పలు అంతర్జాతీయ శాస్త్రవేత్తల బృందాలకు నాయకత్వం వహించారని తెలిపారు. అయన సేవలకు గుర్తింపుగా స్వస్థ భారత అవార్డు (2010), హిమాచల గౌరవ అవార్డు(2011), లంగ్ ఇండియా అవార్డు (2014), బిసిరాయ్ అవార్డు (2014) లతో పాటు 2015 సంవత్సరంలో భారత ప్రభుత్వం నుంచి ఉత్తమ పౌర పురస్కారం " ప్రద్మశ్రీ అవార్డు " అందుకున్నారని తెలిపారు. ఈ నెల 14వ తేదీన జరిగే 41వ వ్యస్థాపక దినోత్సవంలో గీతం అద్యక్షుడు ఎమ్.శ్రీభరత్ ఈ అవార్డును ఎయిమ్స్ డైరక్టర్‌కు అందించనున్నారని వైస్ ఛాన్సలర్ తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ రణదీప్ గులేరియా గీతం ధార్మికోపన్యాసం చేస్తారని వైస్ ఛాన్సలర్ తెలిపారు.

### ప్రతిభ గల క్రీడాకారులను ప్రోత్సహించేందుకు

# ప్రత్యేక ప్రణాళిక రూపొందిస్తున్నారు

- వైయస్సార్ మెమోరియల్ బాక్సింగ్ సీఎం కప్ 2021 ట్రోఫీని ఆవిష్కరించిన మంత్రి అవంతి
- సుమారు 300 మంది బాక్సింగ్ క్రీడాకారులు తలపడతారు




సీతమ్మధార : వైయస్సార్ మెమోరియల్ బాక్సింగ్ సీఎం కప్ 20 21 పోటీల ట్రోఫీ ని రాష్ట్ర పర్యాటక మరియు సాంస్కృతిక, క్రీడా విభాగం మంత్రి ముత్తంశెట్టి అవంతి శ్రీనివాస్ శుక్రవారం సీతమ్మధారలోని తన నివాసం వద్ద ఆవిష్కరించారు. రాష్ట్ర బాక్సింగ్ అసోసియేషన్ ఉత్తర్వులు మేరకు మధురవాడ మారుతి బాక్సింగ్ క్లబ్ చంద్రంపాలెం జిల్లా పరిషత్ హై స్కూల్ గ్రౌండ్ లో ఈ పోటీలు నిర్వహించనుంది. ఆగస్టు 31 మొదలుకొని సెప్టెంబర్ 2వ తేదీ వరకు సబ్ జూనియర్ బాయ్స్ అండ్ గర్ల్స్ విభాగాల్లో ఈ పోటీలు జరగనున్నాయి. సుమారు 300 మంది బాక్సింగ్ క్రీడాకారులు తలపడనున్న ఈ పోటీలకు మారుతి బాక్సింగ్ క్లబ్ ఆతిథ్యం ఇవ్వనున్నది. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి అవంతి శ్రీనివాస్ మాట్లాడుతూ స్వర్గీయ వైయస్ రాజశేఖర్ రెడ్డి జ్ఞాపకార్థం ఈ పోటీలు ఏర్పాటు చేయడం అభినంద నీయమన్నారు. ప్రతిభగల క్రీడాకారులను ప్రోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళిక రూపొందిస్తున్నారు. ద్రోణాచార్య అవార్డు గ్రహీత ఐ. వెంకటేశ్వర రావు మాట్లాడుతూ విశాఖ లో బాక్సింగ్ కు ఉన్న ప్రాధాన్యత దృష్ట్యా ప్రతిష్ఠాత్మకమైన సీఎం కప్ ఇక్కడ నిర్వహిస్తున్నామని చెప్పారు. పోటీల నిర్వాహకుడు వంకాయలు మారుతి ప్రసాద్ మాట్లాడుతూ ప్రతి ఏడాదిలాగే ఈ ఏడాది కూడా రాష్ట్ర క్రీడా మంత్రి అవంతి శ్రీనివాస్ ప్రాతినిధ్యం వహిస్తున్న భీమిలి నియోజకవర్గంలో ఈ పోటీలు నిర్వహిస్తున్నందుకు ఆనందంగా ఉందన్నారు. వైజాగ్ జర్నలిస్ట్ ఫోరం అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ జాతీయ కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు మాట్లాడుతూ విశాఖలో క్రీడా ప్రమాణాల మెరుగుకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తా మన్నారు. ఈ సందర్భంగా పోటీల నిర్వాహకులకు శుభాభినందనలు తెలియజేశారు. ఈ కార్య క్రమంలో జిల్లా క్రీడా అధికారి ఎం సూర్యారావు, రాష్ట్ర నగరాల కార్పొరేషన్ చైర్ పర్సన్ పిల్ల సుజాత సత్యనారాయణ, రాష్ట్ర మరియు జిల్లా బాక్సింగ్ సంఘం ప్రతినిధులు దల్లి రామకృష్ణారెడ్డి, శర్మ, లక్ష్మణ్ రెడ్డి, నూకరాజు, మాధవరావు, అప్పన్న రెడ్డి తో పాటు రాష్ట్ర అమెచ్యూర్ తైక్వాండో సంఘం ఉపాధ్యక్షులు బి ఆనంద్ రావు, షాప్ బాక్సింగ్ కోచ్ సాయి కుమార్, ఐ బీమేస్, వైకాపా నాయకులు పసుపులేటి గోపి, అల్లాడ ఎర్రిబాబు , లింగేశ్వర రావు బ్రదర్స్, పూజారి సీత రామాంజనేయులు(సీత) 1స్టార్ ఐబా సర్టిఫైడ్ ఇంటర్నేషనల్ బాక్సింగ్ కోచ్ అండ్ వర్కింగ్ విత్ కరెంట్ ఇండియన్ విమెన్ టీమ్ కోచ్, పూజారి అమర్నాధ్(అంబూ) 1స్టార్ ఐబా సర్టిఫైడ్ ఇంటర్నేషనల్ బాక్సింగ్ కోచ్ తదితరులు పాల్గొన్నారు.



# అమ్మదయ వుంటే అన్నీ ఉన్నట్లే

- జగన్మాత కనకమహాలక్ష్మి వెనలతో రాష్ట్ర ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలి
- శ్రావణ శుక్రవారం పూజల్లో భాగంగా శ్రీ కనకమహాలక్ష్మికి ప్రత్యేక పూజలు నిర్వహించిన

మంత్రి సీదిరి అప్పలరాజు దంపతులు





విశాఖ సిటీ : దుష్ట శిక్షణ శిష్ట సంరక్షణ కొరకు అవతరించిన ఆదిదేవతా రూపాలలో శ్రీశ్రీశ్రీ కనకమహాలక్ష్మి అవతారం విశిష్టమైనదని, అమ్మ దీవెనలు ఉన్నట్లయితే అన్నీ ఉన్నట్లేనని రాష్ట్ర మత్స్య శాఖ మంత్రి సీదిరి అప్పలరాజు పేర్కొన్నారు. విశాఖ పర్యటనలో భాగంగా శ్రావణమాసం శుభ సందర్భంగా మొదటి శ్రావణ శుక్రవారం పురస్కరించుకొని ఉత్తరాంధ్ర ఇలవేల్పు అయిన శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారిని మంత్రి సీదిరి అప్పలరాజు, శ్రీదేవి దంపతులు దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు, మొదటగా మంత్రి దంపతులకు ఆలయ అధికారులు, వేదపండితులు శాస్త్రోక్తంగా స్వాగతం పలికారు. అనంతరం మంత్రి సీదిరి అప్పల రాజు సతీమణి శ్రీదేవి కనక మహాలక్ష్మీ అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి ఆలయ ప్రాంగణంలో జరిగిన ప్రత్యేక కుంకుమ పూజ కార్యక్రమంలో పాల్గొని అమ్మవారికి కుంకుమార్చన చేశారు. మంత్రి అప్పలరాజు దంపతులకు వేద పండితులు ఆశీర్వచనం చేసి అమ్మవారి తీర్థ ప్రసాదాలను అందజేశారు . అనంతరం మంత్రి సీదిరి అప్పలరాజు మాట్లాడుతూ ఉత్తరాంధ్ర ఇలవేల్పు అయినా శ్రీ కనకమహాలక్ష్మి అమ్మవారి దీవెనలతో రాష్ట్ర ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని అమ్మవారిని కోరినట్లు పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ మత్స్యకార కార్పొరేషన్ చైర్మన్ కోలా గురువులు, ఇచ్ఛాపురం నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త పిరియా సాయిరాజ్, రంజిత్ ప్రాపర్టీస్ డెవలపర్స్ అధినేత అన్నెపు రంజిత్ కుమార్, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువజన విభాగం కార్యదర్శి నంబలా రాజేష్ కుమార్,అన్నెపు సురేష్ కుమార్, గౌరీ త్యాడి, పైలా చిట్టి మరియు మత్స్యకార సంఘం నాయకులు పాల్గొన్నారు.



# నో మాస్కు - నో రైడ్ తప్పనిసరిగా పాటించాలి

### జిల్లా కలెక్టర్ ఎ.మల్లికార్జున



విశాఖపట్నం : ప్రజా రవాణా వాహనాలైన ఆటో, బస్సు, టాక్సీలలో ప్రయాణించే సందర్భంలో తప్పనిసరిగా నో మాస్క్- నో రైడ్ ను ప్రజలందరూ పాటించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ మల్లికార్జున గారు తెలియజేశారు. శుక్రవారం జిల్లా కలెక్టరేటులో నో మాస్క్ -నో రైడ్ పై అవగాహన కర పత్రాలను మరియు స్టికర్లను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కోవిడ్ పై ప్రజలకు మరింత అవగాహన కల్పించే ఉద్దేశ్యంతో ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం 27 రోజుల ప్రచారాన్ని నిర్వహిస్తున్నదని అన్నారు. ప్రజలందరూ తప్పనిసరిగా ప్రజా రవాణా వాహనాలలో ప్రయాణించేటప్పుడు మాస్కును ధరించి ప్రయాణించాలని ఆయన కోరారు. అలానే రవాణా మరియు పోలీసు శాఖాధికారులు నో మాస్కు నో రైడ్ ను అమలైయే విధంగా చూడాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో డి.టి.సి రాజ రత్నం, ఆర్.టి.ఓ ఆర్.సి ఎచ్ శ్రీనివాస్, మోటారు వాహన తనిఖీదారులు కె.వి.ప్రకాశరావు, హరి ప్రసాద్, రోఖి మున్నిస, సహాయక మోటారు వాహన తనిఖీదారులు జి సత్యనారాయణ పాల్గొన్నారు. అనంతరం ఉప రవాణా కమీషనర్ వారి కార్యాలయంలో ఆటో, టాక్సీ, మాక్సీ, బస్సుల అసోషియేషన్ ప్రతినిధులకు కోవిడ్ తగిన ప్రవర్తన పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డి.టి.సి రాజ రత్నం గారు మాట్లాడుతూ ఆగస్టు చివరి నెల నుండి అక్టోబర్ నెలలోగా కోవిడ్ 3rd వేవ్ ప్రారంభామౌతుదన్న ఉహ గానాల నేపధ్యంలో ప్రజా రవాణా వాహనాలలో ప్రయాణీకులను మాస్కు లేకుండా అనుమతించకూడదని కోరారు. అలాగే తప్పనిసరిగా చేతులను సానిటైజర్ తో ఎప్పటికపుడు శుభ్రం చేసుకోవాలని, సామాజిక దూరం పాటించాలని, ప్రయాణికులకు అవగాహన కల్పించాలని ఈ సందర్భంగా కోరారు. ఆర్.టి.ఓ ఆర్.సి.ఎచ్ శ్రీనివాస్ గారు మాట్లాడుతూ ఆటో అసోషియేషన్ వారు తమ డ్రైవర్లకు అవగాహన కల్పించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆరి.టి.ఓ శివ ప్రసాద్, మోటారు వాహన తనిఖీదారులు కె.వి.ప్రకాశరావు, ఆర్ అనిల్ పాల్గొన్నారు.

## జివిఎంసి నందు ఎటువంటి ఉద్యోగ నియామకాలు జరుపుట లేదు

- జివిఎంసి కమిషనర్ డా. జి. సృజన




విశాఖపట్నం : మహా విశాఖపట్నం నగరపాలక సంస్థలో ఎటువంటి డ్రైవర్స్, సూపర్వైజర్సు ఉద్యోగ నియామకాలు జరుగుటలేదని శుక్రవారం జివిఎంసి కమిషనర్ డా. జి. సృజన తెలిపారు. జివిఎంసిలో క్రొత్తగా డ్రైవర్లకు, సూపర్వైజర్లకు, ఉద్యోగ నియామకాలు జివిఎంసి జరుపుట లేదని కమిషనర్ తెలియపరుస్తూ డ్రైవర్లు, సూపర్వైజర్లు నియామకాలు జరుగుతున్నాయని కొంతమంది వ్యక్తులు నిరుద్యోగులను మోసం చేస్తూ వారికి ఉద్యోగాలు ఇప్పిస్తామని సొమ్ములు వసూలు చేస్తున్నారని తెలిసినందున, అటువంటి మోసాలకు గురికావద్దని జివిఎంసి కమిషనర్ పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు.

ఎవరైనా ఉద్యోగాలు ఇప్పిస్తామని నిరుద్యోగులను మోసం చేసినట్లయితే వారిపై నేరుగా పోలేసు కేసు నమోదు చేసుకోవచ్చని కమిషనర్ తెలిపారు.

## ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ఒక రోజు కేటాయించాలి

- విశాఖ కలెక్టరును కోరిన ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంఘ నేతలు



విశాఖపట్నం : ఎస్సీ,ఎస్టీ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కూడా ఒక రోజు కేటాయించి ఆదుకోవాలని ఆయా సంఘాల నేతలు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు శుక్రవారం వారంతా విశాఖ కలెక్టర్ మల్లికార్జునను మర్యాద పూర్వకంగా కలిశారు.

సంఘం కార్యనిర్వాహక గౌరవాధ్యక్షులు రంగయ్య, యజ్జల విజయ్ కుమార్ తో పాటు విశాఖ సంఘం జిల్లా అధ్యక్షులు, జ్ఞానవేణి కుంచె, రాష్ట్ర ఉపాధ్యక్షులు, జిల్లా సలహాదారు. ఎస్సీ కార్పొరేషన్ ఈడీ శోభ, డ్వామా పీడీ ఈడ సందీప్, వీఎంఆర్డీఏ వోఎస్టీ వాణి మోహన్, సంఘం ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ తదితరులు కలెక్టర్ను కలిసి తమ సమస్యల్ని విన్నవించారు.

అనంతరం ఆయా సమస్యల పట్ల కలెక్టర్ సుహృద్భావంగా స్పందించి హామీ ఇచ్చారనీ నేతలు ఒక ప్రకటనలో తెలిపారు.

అనంతరం నేతలు ఆర్జీవో పెంచల కిషోర్ను కూడా కలిశారు. విజిలెన్స్ పర్యవేక్షణ సమవేశాలకు తమను కూడా ఆహ్వానించాలని కోరారు.

VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS .,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ⋆ Phone : 2564353, Fax : 0891-2569004 ⋆ e-mail: vijayabhanudaily@gmail.com